# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 17, ఏప్రిల్ 2023 16 పేజీలు




9లో...

## మెరుగైన వైద్యం అందించండి

- ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంచండి
- ప్రభుత్వ ఆసుపత్రిలో అర్ధరాత్రి కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 35

సహర్
ఉ॥ 04 : 32






2 లో..

## ఓటు అడిగే హక్కు..
# బీఆర్ఎస్‌కే ఉంది

- ఖమ్మం కోసం కడుపుకట్టుకుని పనిచేశా
- ఎవరి శపథాలూ ఇక్కడ పనిచేయవు
- ప్రజల ఆశీర్వాదాలే మాకు శ్రీరామరక్ష
- కేసీఆర్ చేయి వదిలిన వాళ్లు శంకరగిరి మాన్యాలకే
- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే ఒక్క బీఆర్ఎస్‌కే ప్రజలను ఓటు అడిగే హక్కు ఉందని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధి కోసం కడుపుకట్టుకొని పనిచేసిన తమను ప్రజలే ఆశీర్వదించి అసెంబ్లీకి పంపుతారని, ఇక్కడ ఎవ్వరి మంగమ్మ శపథాలూ పనిచేయవని అన్నారు. ఆదివారం స్థానిక పాపిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఖమ్మంలో ఒకాయన మన పార్టీని భూస్థాపితం చేస్తామని మంగమ్మ శపదాలు చేస్తున్నారని, అలాంటి శపదాలు చాలా చూశామని, కేసీఆర్ ముందు



## రామ నామ స్మరణతో మారుమోగిన
# భద్రాద్రి




2 లో..

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. వీరి రాకతో దేవస్థానం పరిసర ప్రాంగణ మంతా శ్రీరామ ..జయ రామ .. జయ జయ రామ నామజపంతో

- అధిక సంఖ్యలో శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న భక్తులు
- నూతన సేవలను ప్రారంభించిన కార్యనిర్వహణాధికారి రమాదేవి
- నేత్రానందపర్వంగా రామయ్య కళ్యాణం





## రూ.పదివేలు ఇస్తే..
# పహారా కాస్తే

2 లో..

- అడవి దొంగకి అధికారుల అండాదండా
- అక్రమాల్లో ఉన్నతాధికారులకు కూడా వాటాలే
- అటవీ అధికారి అక్రమాలపై చర్యలు శూన్యం
- నిద్రావస్థలో అటవీశాఖ జిల్లా ఉన్నతాధికారులు
- గతంలో కర్రల లోడును పట్టుకొని డబ్బులు తీసుకొని దర్జాగా వదిలేసిన అధికారిపై చర్యలేవి.?

లక్ష్మీదేవిపల్లి, ప్రభాతవార్త:

"రేయ్... ఈ అడవి నాదే... వేటా నాదే... నన్నెవడు ఏం చేయలేడ్రా... ఎందుకంటే ఇది నా అడ్డా... నా అడ్డాలోకి వచ్చే దమ్ము, ధైర్యం ఎవరికి లేదు... నేను ఆడిందే ఆట పాడిందే పాట... అయినా నాకు ఉన్నతాధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి.. నేను దొరికిపోతే ఉన్నతాధికారులు వెంటనే నా సైడు మాట్లాడతారు. నన్ను సేవ్ చేయడానికి వారంతా ఉన్నారు... అయినా నేనొక్కడినే తీసుకోవట్లేదు గా... తీసుకున్న దాంట్లో అందరికీ తలోకొంత



16లో...

## పొంగులేటి గూటికే మేమంతా...

-బీఆర్ఎస్ పార్టీకి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు రాజీనామా



16లో...

## రాష్ట్ర అండర్ 20 అథ్లెటిక్స్‌లో జిల్లా అథ్లెట్లకు 4 పతకాలు

## కళ్ళు తెరిచారు .. మరమ్మతులు చేపట్టారు

-భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై మరమ్మతులను చేపట్టిన ఆర్అండ్‌బీ అధికారులు

-రహదారి మరమ్మతులకు గురవ్వడంతో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదాలు



రోడ్డుకు మరమ్మతు పనులు చేస్తున్న దృశ్యం

8లో...

## రామనామంతో మారుమోగిన భద్రాద్రి

(మొదటి పేజీ తరువాయి..)

వారి మూలవరులకు సువర్ణ పుష్ప అష్టోత్తర శతనామార్చన, శ్రీస్వామి వారికి అంతరాలయ అభిషేకం, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా ఆదివారం నుండి భక్తులకు మరిన్ని రామయ్య సేవలు కల్పించే విధంగా రూపొందించిన సేవా కార్యక్రమాలను ఆదివారం మొదటి టిక్కెట్ కొనుగోలు చేసి వేదాశీర్వచనంలో పాల్గొన్నారు. భక్తజనం దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. శ్రీస్వామి వారి దర్శనానికై క్యూలైన్‌లలో ఉన్న భక్తులకు దేవస్థాన సిబ్బంది మంచినీటి సౌకర్యం కలిస్తూ ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా చేశారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆర్.రమాదేవీ పర్యవేక్షించారు.

**-నేత్రనందపర్వంగా రామయ్య కళ్యాణం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం నేత్రనందపర్వంగా సాగింది. ఈ కళ్యాణ తంతును ఆదివారం అమరవాది మురళీకృష్ణమాచార్యులు, పొడిచేటి తిరుమల సీతారామాచార్యులు వైభవోపేతంగా నిర్వహించారు.



ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకుని వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసు కుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. అనేక మం ది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణ గావించారు.

## పది వేలు ఇస్తే పహారా కాస్తా..

(మొదటి పేజీ తరువాయి..)

ఇచ్చుకుంటూనే ఉన్నా.. అందుకే నేను ఏం చేసినా ఎవరు అడిగే వారు లేరు... మీరైతే నా వాటా ఇచ్చుకోండి... అడవి సంపదను దొరికనంతా దోచుకోండి..." అంటూ మనోడు దర్జాగా అటవీ సంపదను బయటికి పంపించి సొమ్ములు చేసుకుంటున్నాడు. ఆలీ సాబ్... ఇదేంటి... మా ఊరి పక్కన అడవిలో అనుమతులు లేకుండా రాళ్లు, కలప తరలిస్తున్నారు... సమీపంలోని వాగులో ఇసుక తోడుతున్నారు అని ఎవరైనా ఫోన్ చేస్తే ఇక అంతే... సదరు అధికారి పంట పండినట్లే... ఎవరైతే ఫోన్ చేస్తారో వారి పేర్లను, అడ్రస్‌ను అక్రమ రవాణా చేసే వారికి చెప్పేసి వారి వద్ద నుంచి వేలల్లో ముడుపులు తీసుకుంటున్నాడు. ఇలా ఎవరైతే సమాచారం ఇస్తున్నారో వారితో అక్రమార్కులు గొడవలు దిగి కొన్ని సార్లు దాడి చేసిన సంఘటనలు కూడా లేకపోలేదు. మనోడు నారధముని అంశలో పుట్టాడే ఏమో కానీ అక్కడివి ఇక్కడ... ఇక్కడివి అక్కడ చెప్పడంలో పెద్ద దిట్ట. అటవీ అధికారి ఆలీ ఇటీవల మండలంలో రాళ్లలోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను నడిరోడ్డుపై ఆపి రూ.10 వేలు బేరమాడి డబ్బులు తీసుకొని వదిలేసిన సంఘటన ఉన్నతాధికారులకు తెలియడంతో మరలా ఆ ట్రాక్టర్‌ను పట్టుకొని సెంట్రల్ పార్కులో ఉంచాడు. అయితే రాళ్లలోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న అధికారి లోడు లేకుండా కేవలం ట్రాక్టర్‌ను మాత్రమే పట్టుకొని అదుపులో పెట్టాడు. కేవలం ఖాళీ ట్రాక్టర్‌ను ఎందుకు స్వాధీనం చేసుకుంటారు. ట్రాక్టర్‌లో ఏం తరలించకపోతే ఎలా పట్టుకుంటారని ఎవరైనా ప్రశ్నిస్తే వెంటనే ఎంతోకొంత తీసుకొని వదిలేద్దామనే ప్లాన్‌లో ఉన్నారో ఏమో కానీ అధికారులు మాత్రం ఎవరికీ తెలియకుండానే దర్జాగా అక్రమాలకు తెరలేపుతున్నారు. మీరు పది వేలు ఇస్తే మీకు ఏం కాకుండా పహారా కాస్తామని, ఉన్నతాధికారులు ఎవరైనా వస్తే వెంటనే మీకు సమాచారం ఇస్తామంటూ అధికారులు చెప్పకనే చెప్తున్నారు. అడవిదొంగకి ఉన్నతాధికారులు అండదండలు పుష్కలంగా ఉన్నాయంటూ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కంచే చేనును మేస్తే ఇక ఎవరికి తెలుస్తుంది... ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడు అన్న సామెతను నిజం చేస్తున్నారంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో కర్రల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను లక్ష్మీదేవిపల్లి ఎస్సై పట్టుకొని ఫారెస్టు అధికారికి అప్పగించారు. అయితే సదరు అధికారి మాత్రం లంచం తీసుకొని కర్రలను మాయం చేసి ఖాళీ వాహనాన్నే కార్యాలయాన్ని తరలించారు. ఇలా సదరు అధికారి ఆగడాలు మితిమీరుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే సదరు అధికారిని శిక్షించే తమ పేర్లు కూడా బయట పడతాయి, తాము కూడా ఇందులో ఇరుక్కుపోతామేమో... ఎందుకు మనకు అవసరం లేదు... చూసీ చూడనట్లుగా వదిలేద్దామని అనుకొని పట్టించుకోవడం లేదంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అటవీ అధికారులు స్పందించి సదరు అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూన్నారు.

## చికెన్ కొనేటట్టు లేదు .. తినేటట్టు లేదు

### పసరలో సిండికేట్‌గా మారిన వ్యాపారులు



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

చికెన్ కొనేటట్టు లేదు తినేటట్టు లేదు అని పసర గ్రామస్తులు అంటున్నారు. సామాన్యుడు చికెన్ కొని పరిస్థితులు లేవు. ములుగులో చికెన్ ధర 180/- ఉండగా పక్క గ్రామమైన గోవిందరావుపేటలో రూ.200 కిలో చికెన్ విక్రయిస్తున్నారు. పసరలో మాత్రం రూ.240 చికెన్ అమ్ముతున్నారు. చికెన్ కన్నా చేపలు మిన్న అన్నట్టుగా రూ.150 కేజీ చొప్పున చేపలనుకుంటున్నారు. చేపలు పట్టే ప్రదేశానికి వెళ్లగలిగిన వాళ్లకు రూ.100లకు కిలో చేపలు దొరుకుతున్నాయి. ప్రతి ఆదివారం, అంగడి నడిచే మంగళవారం సుమారు రెండు నుంచి నాలుగు క్వింటాలకు పైగా చేపల విక్రయాలు నడుస్తున్నాయి. వాస్తవంగా మండలంలో అతిపెద్ద పాపులేషన్ ఉన్న గ్రామం పసర. ఉద్యోగులు వ్యవసాయ కూలీలు రైతులు అత్యధికంగా ఈ గ్రామంలో నివసిస్తూ ఉంటారు. అంతేకాక సుమారు 20 గ్రామాలకు పైగా సమీప గ్రామాల నుండి ప్రతినిత్యం అవసరాల నిమిత్తం కొనుగోలు నిమిత్తం ఆరోగ్యం కొరకు ఇతరత్రా పసర రావాల్సిందే. ఇలాంటి పాపులేషన్ పరిస్థితుల్లో వ్యాపారాలు జోరుగా సాగుతాయి. దీనిలో చికెన్ వ్యాపారం ఒకటి ఇక్కడ పేపర్ రేటుకు విక్రయించకుండా ఇక్కడ సిండికేట్‌గా విక్రయిస్తూ వినియోగదారుల జేబుకు చిల్లు పెడుతున్నారు. ఇప్పటికే సిండికేట్‌గా విక్రయిస్తూ వినియోగదారుల జేబుకు చిల్లు పెడుతున్నారు. ఇప్పటికే చాలామంది పక్క గ్రామమైన గోవిందరావుపేటకు పెళ్లి తక్కువ ధరలో చికెన్ తీసుకొని వస్తున్నారు. కోళ్లను వేసే సంస్థ అందరికీ ఒకటే అయినప్పుడు ఒక ధర ఉండకుండా వేర్వేరు ధరలు ఎందుకు అమ్ముతున్నారని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు.

**అధికారుల అండదండలతోనే చికెన్ వ్యాపారం**

అధికారుల అండదండలతోటే చికెన్ వ్యాపారం నడుస్తుందని ప్రజలు తెలుపుతున్నారు. వ్యాపారులు రహదారుల మీదికి వచ్చి ట్రాఫిక్ ఇబ్బందులు కలిగే విక్రయిస్తున్న అధికార యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. అధికార యంత్రాంగానికి మామూల్లు ముడుతున్నందున చికెన్‌పై స్పందించడం లేదని కొందరు బాహాటంగానే తెలుపుతున్నారు. వ్యర్థాలను ఇష్టారాజ్యంగా పడి వేస్తున్న ఇష్టం ఉన్న ధరకు అమ్ముతున్న చికెన్‌లో నాణ్యత ఉందా లేదా అని చూడకుండా వ్యవహరిస్తున్నారంటే దాని అర్థం అదే కదా అని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టి ప్రజల ప్రశ్నకు సమాధానం చెప్పాలని అంటున్నారు.

**నాణ్యత విషయంలో**

నాణ్యత విషయంలో వరుస కథనాలు వెలువడిన నేపథ్యంలో కొందరు బిర్యానీ ప్రియులు స్థానికంగా బిర్యాని తినకుండా దూర ప్రాంతాల నుండి చికెన్ బిర్యాని పార్సెల్ తెచ్చుకుంటున్నామని తెలుపుతున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులను చికెన్ ప్రియులు ఎదుర్కొంటున్నారు. వినియోగదారుల కష్టాలు తీరేదీ ఎన్నాడు ఈ సమస్యకు పరిష్కారం దొరికేది ఎక్కడ అని సతమతమవుతున్నారు.

**ఇష్టారాజ్యంగా చికెన్ అమ్మకాలు**
**కంచర్ల లక్ష్మీనారాయణ పసర గ్రామస్తుడు**

గత సంవత్సరకాలం నుండి పసర గ్రామంలోని చికెన్ వ్యాపారులు అంత ఏకమై జిల్లాలోనే ఎక్కడా లేనివిధంగా కేజీకి రూ.60 అదనంగా అమ్మకాలు కొనసాగిస్తున్న ఈ విషయంపై కొందరి అధికారులకు సమాచారం ఇచ్చిన పత్రికల్లో కథనాలు వచ్చిన ఎవరు పట్టించుకోవడంలేదని, ఇకనైనా అధికారులు స్పందించి చికెన్ ధరను నియంత్రించి పేపర్ రేటుకు అమ్మకాలు జరిగేలా చూడాలి ఆయన కోరారు.

## ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్‌కే ఉంది

(మొదటి పేజీ తరువాయి..)

ఇలాంటి అనేక మంగమ్మ శపధాలు భూస్థాపితం అయ్యాయని అన్నారు. అసెంబ్లీ గేట్‌ను తాకనివ్వను అని శపధాలు చేసున్న వారికి చెప్తున్న నీ శపధాలు బూడిదలో పోసిన పన్నీరులా మారుతుందన్నారు. ప్రజలు కదా నన్ను అసెంబ్లీకి పంపేది..ఈ అభివృద్ధిని చూసి కదా ప్రజలను మనలను అసెంబ్లీకి పంపేది. మనకేదో కడుపునొప్పి కలిగిందని బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం సరైనది కాదన్నారు. నువ్వు అసెంబ్లీకి పంపేది ఏంటి ఆ అధికారం ప్రజలకు కదా ఉంది. నగరంలో నాలుగు వేలీ మందికి ఉన్న చోటే ఇళ్ళకు జివో నెంబర్ 58,59 ద్వారా ఇళ్ళకు శాశ్వత పట్టాలు మంజూరు, సీఎం సహాయనిధి ద్వారా రూ. 20 కోట్లు, 30 వేల మందకి పెన్షన్లు, 30 వేల మంది తల్లులకు కేసీఆర్ కిట్స్, 8 వేల మందికి కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ ద్వారా 76 కోట్ల పంపిణీ, దసరాకు బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫాలు, కిస్మస్ కానుకలు ఇలా అనేక సంక్షేమ పథకాలు అందుకుని, మన అభివృద్ధిని చూసిన ప్రజలే మనులను అసెంబ్లీకి పంపిస్తారని తెలుసుకోవాలన్నారు. మాయ మాటలతో తెలంగాణను అగం పట్టేయ్యాలని చూస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మొన్న చీమలపాడులో జరిగిన ఘటన అత్యంత బాధకరమన్నారు. వారి కుటుంబాలను ఆదుకుంటామని స్పష్టం చేశారు. వారికి ప్రకటించిన రూ. 10 లక్షలు అతి త్వరలోనే వారి కుటుంబాలకు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మేయర్ నీరజ, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## వార్త కథనంతో కదిలిన అధికార యంత్రాంగం

### వారం రోజుల్లో సమస్య పరిష్కారిస్తామని హామి ఇచ్చిన ఆర్టీసి డీఎం వార్త కథనానికి స్పందన

**నల్లబెల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

ఈ నెల 12న నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండు సమీపంలో గల మరుగుదొడ్ల సమస్యపై 'మరుగుదొడ్లు ఉన్నా ఇబ్బందులు తప్పవా' అని కథనం ప్రచురితం కావడంతో స్పందించిన నర్సంపేట ఆర్టీసి డీఎం విజయ మాధురి ఈ సమస్యపై ఆదివారం మండల కేంద్రానికి చేరుకొని పరరిశీలించారు. అనంతరం గ్రామస్తులను, ప్రయాణికులను బస్టాండు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దీంతో గ్రామస్తులు ప్రయాణికులు మరుగుదొడ్ల సమస్యలతో పాటు బస్సుల రాకపోకల సమయ సూచిక ఏర్పాటు మంచినీటి వసతి, నల్లా కనెక్షన్లు బస్టాండు భవనంలో ఫ్యాన్లు, ఏర్పాటు చేయాలని పేర్కొనడంతో స్పందించిన డీఎం విజయమాధురి వారం రోజుల్లో సమస్యలన్నింటిని పరిష్కరించడంతో పాటు మరుగుదొడ్లకు సంబందించిన సమస్యను పూర్తిగా పరిష్కరించి వినియోగంలోకి తెస్తామని ఆమె హామి ఇచ్చారు. అనంతరం వార్త కథనంతో మమేకమై కదిలిని వివిధ సంఘాల నాయకులు బస్టాండు సమీపంలో గల మరుగుదొడ్ల ముందు కూర్చొని వెంటనే సమస్య పరిష్కరించాలని నిరసన తెలుపడంతో వారికి సైతం డీఎం వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామి ఇవ్వడంతో వారు నిరసనను విరమించారు. వీరి వెంట స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఆర్టీసి గైడ్ మైపాల్, సిబ్బంది రవి, స్థానికులు, ప్రయాణికులు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, ప్రశాంత్, రజిత, రవి, వినోద్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రభాతవార్తను అభినందించిన మండల ప్రజలు, ప్రయాణికులు..**

నల్లబెల్లి బస్టాండు సమీపంలో గల మూత్రశాలలు మరుగుదొడ్లు గత ఆరు నెలలుగా మూతపడి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కోవడంతో దీనిపై వార్త కథనం ప్రచురితం కావడంతో స్పందించిన సంబంధిత శాఖాధికారులు వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామి ఇవ్వడంతో ప్రయాణికులు, మండల ప్రజలు ప్రభాతవార్తను అభినందించారు.

## రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి

**పాలకుర్తి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**

తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడవ మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ హైదరాబాద్‌లోని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నివాసంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నామని తెలిపారు. రజక వృత్తిదారుల సంఘం 250యూనిట్ల అందించామని మోడ్రన్ దోబిగాట్స్ అన్ని జిల్లాలో మున్సిపల్ కేంద్రాలలో నిర్మిస్తున్నామని, మరిన్ని సంక్షేమ పథకాలు రజకులకు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నరేష్, ఆశయ్య, ఏదునూరి మదార్, ఉపేందర్, భూమరంగయ్య, లొంక ఐలయ్య, రమేష్, మల్లేశ్, కొండయ్య, కొమురయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ముద్దుల కాలువకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి ప్రభాతవార్త:**
మెట్రోడ్రగ్ అధినేత ప్రముఖ పారిశ్రామికవేత్త రాజ్యాసభ సభ్యులు డాక్టర్ బండి పార్ధసారధి రెడ్డి సొంత నిధులతో నిర్మిస్తున్నటువంటి ముద్దుల కాలువ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం భూమి పూజ చేశారు. రాజ్యసభ సభ్యులు స్వగ్రామమైన కందుకూరు గ్రామంలో తన సొంత నిధులతో ముద్దుల కాలువకు రూ.10లక్షల నిధులను వెచ్చించి నిర్మించాలని ఆయన ముందుకు రావడంతో ఈ నిర్మాణ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. రైతుల కోరిక మేరకు రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారధి రెడ్డి ముందుకు వచ్చి ముద్దుల కాలువ నిర్మాణ పనులు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. సేవా దృక్పథంతో వారి స్వగ్రామమైన కందుకూరులో విద్యార్థుల కొరకు, జూనియర్ కళాశాలను, సత్తుపల్లిలో గ్రంధాలయం నిర్మాణాలకుగాను, సత్తుపల్లిలో బండి శోభనాచలం కళాశాల నిర్మాణాలను సొంత డబ్బులతో నిర్మించడానికి ముందుకొచ్చి ఆయన సేవ గుణాన్ని చాటుతున్నందుకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారధి రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, ఎంపీపీ పగట్ల వెంకటేశ్వరావు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, ప్రముఖులు మందపాటి వెంకటరెడ్డి, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ దాసరి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఫల్టీ ఘటనలో మరో యువకుడు మృతి

**కామేపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం పండితాపురం ప్రధాన రహదారిపై ట్రాక్టర్ ఫల్టీ కొట్టిన సంఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న యువకుడు నకిరికంటి సత్యబాబు (35) ఆదివారం మృతి చెందారు. అందుకు సంబంధించిన వివరాలు... సింగరేణి రూరల్ సీఐ నూనె వెంకటేశ్వర్లు కథనం మేరకు ఇలా ఉన్నాయి... సూర్యపేట జిల్లా అనంతగిరి గ్రామం నుండి పండితాపురంకు పెన్సింగ్ రాళ్ళ లోడుతో వస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి ఈ నెల 13న ఫల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో అనంతగిరికి చెందిన యువకుడు చిన్నం ప్రవీణ్ మృతి చెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో చికిత్స పొందుతూ సత్యబాబు మృతి చెందాడు. దీంతో ఈ సంఘటనలో మృతి చెందిన వారి సంఖ్య రెండుకు చేరింది. సత్యబాబు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నూనె వెంకటేశ్వర్లు తెలిపారు.

## పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు

**ముదిగొండ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :**
మండలంలోని కట్టకూరు గ్రామంలో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారంతో ముదిగొండ ఎస్సై నరేష్ తమ సిబ్బందితో స్థావరాలపై దాడులు చేయగా పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకున్నారు. పేకాట స్థలంలో రూ. 12,500లు నగదు, 2 బైకులు, 3 సెల్ ఫోనులు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లుగా ముదిగొండ ఎస్సై నరేష్ తెలిపారు.

## కొత్తగూడెంలో వృద్ధుడి హత్య

**కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 16 - ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పరిధిలోని కూలీలైన్ ఏరియాలో వృద్ధుడు పోచయ్య (70) దారుణ హత్యకు గురయ్యాడు. పోచయ్య పెంచుకుంటున్న కుమారుడు చంద్రం ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో విషయం తెలిసిన సదరు మహిళ భరత హరిప్రసాద్ కోపోద్రిక్తుడయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న చంద్రం పరారయ్యాడు. చంద్రం కోసం ఇంటికి వెళ్లిన హరిప్రసాద్ అతను దొరక్క పోవడంతో క్షణికావేశంతో పోచయ్యను బూటుకాలితో తొక్కి హత్య చేశాడు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి





**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 16 - ప్రభాతవార్త:**
స్నానానికి వెళ్లిన వ్యక్తి విద్యుదాఘాతంతో మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని బోరింగ్‌తండాలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... మండలంలోని బోరింగ్‌తండాకు చెందిన భూక్యా లవకుమార్ (30) కూలీ రైతుగా జీవనం సాగిస్తున్నాడు. స్నానానికి వెళ్లిన వ్యక్తి ఒక్కసారిగా అరిచి కిందపడిపోవడంతో కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా విగత జీవిగా కనిపించాడు. హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. లవకుమార్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## బ్రిడ్జి పనులను పూర్తి చేయాలి

**నెల్లికుదురు:** మండలంలోని శ్రీరామగిరి, వెంకటాపురం గ్రామాల మధ్య నిర్మాణం చేపడుతున్న హైలేవల్ బ్రిడ్జి పనులను పూర్తి చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ డిమాండ్ చేశారు. ఆదివారం శ్రీరామగిరి, వెంకటాపురం గ్రామాల మధ్య నిర్మాణం చేపడుతున్న హైలేవల్ బ్రిడ్జి పనులు పూర్తి చేయకుండా వదిలేసిన పనులను పరిశీలించారు.

# నేరాలు-దారుణాలు

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్సార్‌టిపి నేతలు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**
వైఎస్సార్‌టిపి బైరవునిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు మాతంగి రాజేందర్ మాతృవియోగంకు గురైనారు. ఆదివారం మాతంగి రాజేందర్ మాతృమూర్తి మాతంగి సైదమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే వైఎస్సార్‌టిపి అధినేత వైఎస్ షర్మిల పాలేరు నియోజకవర్గ వ్యక్తిగత సహాయకుడు నంద్యాల రవీందర్‌రెడ్డి, పాలేరు నియోజకవర్గం పార్టీ అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, మండల నాయకులు బోయిన ఉపేందర్, సూరేపల్లి శ్రీను మృతురాలు మాతంగి సైదమ్మ భౌతికకాయంను సందర్శించి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

## పిడుగుపాటుకు వ్యక్తి గాయాలు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



ఉరుములు, మెరుపులతో ఆకస్మికంగా కురిసిన వానతో పిడుగు పడి ఓ వ్యక్తి శరీరం కాలిపోయిన సంఘటన టేకులపల్లి మండలం మద్రాస్‌తండా పంచాయతీ కొండగులబోడు గ్రామంలో ఆదివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. కొండంగులబోడు గ్రామానికి చెందిన జర్పుల సంతోష్‌కుమార్ అనే వ్యక్తి జర్పుల శంకర్‌తో కలిసి పొలం పనులకు వెళ్లారు. అదే సమయంలో ఉరుములు, మెరుపులతో వర్షం కురియడంతో పాటు పిడుగుపాటు జరిగింది. ఒక్కసారిగా పిడుగు పడటంతో జర్పుల సంతోష్‌కుమార్ శరీరం కాలిపోయింది. పక్కనే ఉన్న వ్యక్తి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి హుటాహుటిన వెంటనే కొత్తగూడెం ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ముగ్గురికి గాయాలు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు-కొత్తగూడెం ప్రధాన రహదారిలోని తొమ్మిదోమైలుతండా సమీపంలో ఆదివారం గుర్తుతెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి. ఇల్లెందు నుంచి కొత్తగూడెం వైపు వెళ్తున్న ఉసిరికాయలపల్లికి చెందిన జె.వికాస్, పి.పవన్, ఇల్లెందుకు





చెందిన పి.వర్మలను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలై రోడ్డుపక్కన పడి ఉండటంతో సమాచారం అందుకున్న టేకులపల్లికి చెందిన 108 అంబులెన్స్ సిబ్బంది తక్షణమే చేరుకొని క్షతగాత్రులను ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బిజెపిని గద్దె దించడమే ధ్యేయం: బాగం

### సంఘీభావం తెలిపిన సిపిఎం, బిఆర్ఎస్

**వైరా, ఏప్రిల్16,ప్రభాతవార్త:**
దేశ్ బచావో మోడీ హఠావో నినాదంతో సిపిఐ పార్టీ చేపట్టిన ప్రజాపోరు యాత్ర వైరాకు చేరుకుంది. వైరా రింగు రోడ్డు వద్ద జరిగిన సభలో సిపిఐ జాతీయకార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ బిజెపిని పారద్రోలాలని, దేశాన్ని రక్షించాలని నినాదంతో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో పోరుయాత్ర ప్రారంభించడం జరిగిందన్నారు. సిపిఐ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోరుయాత్రకు స్వాగతం పలికినందుకు కృజ్ఞతలు తెలిపారు. నరేంద్రమోడీ ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ ఉన్నాడని, మోడీ 9 సంవత్సరాల పరిపాలనలో ఆదాని, అంబానీ లాంటి కారొనపరేట్ సంస్థల పరిపాలన కొనసాగుతుందన్నారు. 400 ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేసుకుంటే ఆ ప్రభుత్వ రంగ సంస్థలను నరేంద్రమోడీ ప్రభుత్వం అమ్ముతుందని, పొత్తుల్లో ఎవరికి సీటు వస్తే వారికి సహకారం చేసుకోవాలని అన్నారు. మెజారిటీ లేకపోయినా 9 రాష్ట్రాల్లో



ప్రభుత్వాలను సిబిఐ ఈడి పేరుతో కూల్చిన పరిస్థితి నరేంద్రమోడీ ప్రభుత్వం చేస్తుందన్నారు. అంబేద్కర్ కల్పించిన హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం బిజెపిని ఆర్ఎస్ఎస్ విమర్శిస్తే అక్రమ కేసులు, రాజద్రోహం కేసులు పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, దేశంలోని రైతాంగం ఢిల్లీలో 12 నెలలపాటు ఉద్యమం చేసి చట్టాలను రద్దు చేయడం జరిగిందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కోట్ల రూపాయల రుణమాఫి చేస్తూ రైతన్నలను విమర్శిస్తున్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి పార్టీని ఓడించేందుకు కమ్యూనిస్టు పార్టీలు ఇతర పార్టీలతో ముందుకెళ్లి బిజెపిని గద్దె దింపడమే ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ వైరా నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబాబు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గండి సురేష్, సిపిఐ మహిళా సంఘాల జిల్లా అధ్యక్షురాలు ఏపూరి లతాదేవి, పోటు కళావతి, గోవిందరావు, దొండపాటి రమేష్, యామాల గోపాలరావు, బొంతు రాంబాబు, ముళ్ళపాటి సీతారాములు, బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, సుంకర సుధాకర్, పారుపల్లి క్రిష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి :ఎస్ఐ

**మధిర,ఏప్రిల్14ప్రభాతవార్త**

విద్యార్థులు, యువత ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని విజ్ఞానం కోసం సద్వినియోగం చేసుకోవాలని మధిర పట్టణ ఎస్ఐ సోమసతీష్‌కుమార్ కోరారు. శుక్రవారం పట్టణంలోని శ్రీనిధికాన్సెప్ట్ స్కూల్‌లో పాఠశాల అధినేత బట్టాఅంబన్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎస్ఐ పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతూ సెల్‌ఫోన్‌ల వినియోగంలో బాగంగా ఉపయోగిస్తున్న ఇంటర్‌నెట్ సేవలతో విద్యార్థులు ఆన్‌లైన్ గేమ్స్ ఇతర అంశాలపై దృష్టిపెడుతున్నారని, వీటి ద్వారా సైబర్ నేరస్తులు మనకు తెలియకుండానే ఫోన్‌ద్వారా లింక్ అయిన బ్యాంక్ ఖాతాలనుండి నగదును చోరీచేస్తున్న సంఘటనలు అనేకమన్నారు. విద్యార్థులు,యువత సాంకేతికను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉన్నత స్థితికి ఎదగాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు యత్నించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు వెంకట్‌గౌడ్ ఇఫ్తార్ విందు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ఇల్లెందు మాజీ మున్సిపల్ ఛైర్మన్ మడత రమ, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్‌లు ఇల్లెందు పట్టణ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లోని అయితా పంక్షన్‌హాల్‌లో ఇఫ్తార్ విందును ఘనంగా ఏర్పాటు చేశారు. పట్టణ, మండలానికి చెందిన పలువురు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యల వచ్చి విందును ఆరగించారు. ఈ సందర్భంగా వెంకట్‌గౌడ్‌ను ముస్లిం పెద్దలు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఏటా రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీ వస్తుందని దానిలో భాగంగా ఇఫ్తార్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మంచిర్యాల సత్యాగ్రహ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**కామేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా పాల్గొన్న మంచిర్యాల సత్యాగ్రహ సభకు కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు,ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్,ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్‌నాయక్,కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, దారావత్ సంత్య, భూక్యా హరి, బానోత్ చిన్న, ఆలోత్ మోహన్, మాలోత్ ప్రేమ్, వీరబాబు తదితరులు శుక్రవారం తరలివెళ్లా రు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పట్ల మోడీ సర్కార్ అనుసరిస్తున్న స్వార్థపూరిత రాజకీయాలను నిరశిస్తూ ప్రదర్శనను గ్రామాల్లో నిర్వహించిన అనంతరం పార్టీ జెండాలు,బ్యానర్లను చేతబూని సభకు వారు తరలివెళ్లారు.




## బీజేపీ కో హటావో..

### దేశ్ కో బచావో

### దేశసంపదను కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తున్న మోడీ

కరకగూడెం,ప్రభాతవార్త:



బీజేపీ కో హటావో.. దేశ్ కో బచావో..అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐపార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పోరుయాత్రలో భాగంగా ఆదివారం కరకగూడెం మండల కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను,కార్పొరేట్ అనుకూల విధానాలనకు సీపీఐపార్టీ పూర్తిగా వ్యతిరేకమని అన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలు అవలింభిస్తూ సామన్య ప్రజలను మోసం చెస్తుందని రానున్న ఎన్నికల్లో ప్రజలు తగి గుణపాఠం చేప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రావులపల్లి రాంప్రసాద్,నియోజక కార్యదర్శి సరెడ్డి పుల్లయ్య,కరకగూడెం మండల కార్యదర్శి వంగరి సతీష్ తధితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్త సమ్మెకు వీఓఏలు సన్నద్ధం కావాలి

అశ్వాపురం,ఏప్రిల్16,ప్రభాతవార్త:

నేటినుండి(సోమవారం)సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టనున్న వీఓఏల జిల్లా వ్యాప్త సమ్మెకు భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో పనిచేస్తున్న 935మంది సన్నద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సురకంటి అరుణ పిలుపునిచ్చారు.ఆదివారం మండలకేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన వీఓఏల సమావేశంలో ఆమె మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరి,తిరిగి చెల్లింపుల, రికవరీలో వీఓఏలు ప్రధాన భూమిక నిర్వహిస్తున్నారని, మార్చినెల 16,17,18తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా వీఓఏలు కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు చేసినప్పటికీ ఫలితం శూన్యమన్నారు.వీఓఏలకు కనీసవేతనం 26వేల రూపాయలు చెల్లించాలని, ఉద్యోగభద్రత కల్పించాలని,ఈఎస్ఐ,ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు శ్రీలత,కార్యదర్శి రమాదేవి,కోశాధికారి సత్యవాణి, సుమలత, కవిత, హైమావతి, ధనలక్ష్మి, సుగుణ, అండాలు, ముత్తయ్య, శ్రీనివాస్,స్వరూప,లత,నాగరాజు,కుమారి, సుజాత, బేబీ,భవాని,సమ్మక్క,వాణి,కరుణ,సునీత తదితరులు పాల్గొన్నారు.



# నూతన భూగర్భ గనులు ప్రారంభించి యువతకు ఉపాధి కల్పించాలి

### -ప్రతి పోడు రైతుకు హక్కు పత్రాలు అందజేయాలి

### -వచ్చే నెల 14 వరకు ప్రజాపోరు యాత్ర

### -సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్16:



నూతన బొగ్గు బావులు ప్రారంభించి యువతకు ఉపాధి కల్పించాలని, పోడు రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రభుత్వ హామీల అమలుకై జిల్లా సమగ్ర అభివృద్దే లక్ష్యంగా ప్రజాపోరు యాత్ర అని సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి అన్నారు. ఆదివారం మణుగూరు కిన్నెర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీపీఐ దేశవ్యాప్త పిలుపులో భాగంగా విద్వేశాలతో పరిపాలన సాగిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడంతోపాటు రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, జిల్లా సమగ్ర అభివృద్దే లక్ష్యంగా సీపీఐ ఆధ్వర్యంలో బీజేపీ కో హఠావ్.. దేశ్ కో బచావ్.. ఇంటింటికి సీపీఐ అని పార్టీ పిలుపులో భాగంగా ఈ నెల 14న ఇంటింటికి సీపీఐ ప్రజాపోరు యాత్ర ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగానే మణుగూరుకు విచ్చేయడం జరిగిందన్నారు. వచ్చే నెల 14 వరకు ప్రజాపోరు యాత్ర కొనసాగుతుందన్నారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని అన్నారు. కేసీఆర్‌తో సీపీఐ పొత్తు పెట్టుకున్నప్పటికీ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తామన్నారు. గోదావరి వరద ముంపు ప్రాంతాల అభివృద్ధికి రూ.వెయ్యి కోట్లు ఇస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు ఆ నిధులు మంజూరు చేయకపోవడం దారుణమన్నారు. పినపాక నియోజకవర్గంలో పులుసు బొంత ప్రాజెక్టు నిర్మాణం త్వరగా పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించాలన్నారు. సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, గిరిజన, గిరిజనేతర పేదలు ధరఖాస్తులు చేసుకున్న ప్రతి పోడు రైతుకు హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో 2,97,748 ఎకరాలకు పట్టాలు ఇవ్వాలని, పోడు సాగుదారులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయడంతోపాటు ఇంటి స్థలం ఇచ్చి గృహ నిర్మాణానికి రూ.6లక్షల ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మున్నా లక్ష్మీకుమారి, బందెల నర్సయ్య, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, రత్నకుమారి, ధనలక్ష్మీ, భూలక్ష్మీ, తోట రమేష్, సర్వర్, మంగి వీరయ్య, సత్యనారాయణ, రవి, శివకృష్ణ, రాజబాబు పాల్గొన్నారు.

## లారీల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

### -బీటీపీఎస్ సీఈకి వినతి పత్రం

### అందజేసిన సామాజిక కార్యకర్త కర్నే రవి

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్16:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నుండి భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)కు వెళ్తున్న బొగ్గు లారీల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నే రవి ఆదివారం సీఈ బి.బిచ్చన్నను కలిసి వినతి పత్రం అందజేశారు. రాత్రింభవళ్లు బొగ్గు లారీలు ఓవర్ లోడ్, ఓవర్ స్పీడ్‌తో వెళ్తున్నాయని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు, పశువులు ప్రాణాలు పోయాయని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఉద్యోగులు, ప్రజలు తిరిగే వేళల్లో బొగ్గు లారీలు నిలుపుదల చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఇదే విషయాన్ని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బేకరీ, స్వీట్ షాపు ప్రారంభించిన లక్ష్మీనారాయణ

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్16:



మణుగూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మౌనికా బేకరీ అండ్ స్వీట్ షాప్ ఆదివారం తెలంగాణ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ ఈసీ మెంబర్, వేణు రెస్టారెంట్స్ అధినేత లక్కం లక్ష్మీనారాయణ ప్రారంభించారు. కొత్తగా షాపు ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన పదార్థాలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ స్వీట్స్ రంగారావు, సీహెచ్ బాలు, కూన నాగరవీంద్రారెడ్డి, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లేడీస్ క్లబ్ సేవలు అభినందనీయం

### -మణుగూరు ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్16:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అమ్మానాన్న వృద్ధాశ్రమానికి కూలర్ అందజేశారు. అనంతరం మణుగూరు ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి మాట్లాడుతూ ఇటీవల కాలంలో సుమారు 3లక్షల రూపాయలపై చిలుకు పలు రకాల సామాజిక కార్యక్రమాలకు ఖర్చు పెట్టారన్నారు. సింగరేణి లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. వృద్ధులకు వేసవి దృష్ట్యా కూలర్ అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి బి.అనిత, సువర్ణ, కవిత, స్వర్ణ, శోభ, సరిత, అరుణ, ఫ్యానీ, లక్ష్మీ, సేవా సమితి సభ్యులు నాసర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ పట్ల ప్రజలు తస్మాత్ జాగ్రత్త

**-వేసవిలో ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి-ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలి**





కామేపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: ఎండలు తీవ్రంగా ఉన్నప్పుడు మనిషి శరీరంలో మెదడులో ఉన్న ఉష్ణోగ్రతను నియంత్రించే కేంద్రం దెబ్బతినడం వల్ల వడదెబ్బ వస్తుంది.వడదెబ్బ తగిలిన వారిలో 40శాతం మరణాలు సంభవిస్తాయి.ఇది చాలా ప్రమాదకరమైంది.ప్రాణాంతకరమైనదని డాక్టర్ నెల్లూరి చందన, ఎంపీడీవో సిలార్ సాహెబ్,వైద్యసిబ్బంది అన్నారు.ఈ నేపథ్యంలో ప్రజలు చేపట్టాల్సిన జాగ్రత్తలను ఆదివారం వారు వివరించారు.

**- వేయవల్సిన ప్రథమ చికిత్స......**

వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడగల ప్రదేశానికి తీసుకువెళ్ళాలి.ఆ వ్యక్తి శరీరంపై ఉండే దుస్తులను తొలగించి చల్లని నీటితో కడగటం గానీ, చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవటం చేయాలి.శరీరం అంతా చల్లని గాలి తగలేలా చూడాలి.వారికి చల్లని నీరు లేదా మజ్జిగ లేదా కొబ్బరినీరు లేదా నిమ్మరసం లేదా ఓఆర్ఎస్ ద్రావణం (చిటికెడు ఉప్పు, చారెడు పంచదార కలిపిన ద్రావణం) త్రాగించాలి.సమయం వృదా చేయకుండా వెంటనే వైద్యుని సంప్రదించాలి. వడదెబ్బ నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవడానికి క్రింది సూచనలు పాటించి మీ ఆరోగ్యాన్ని కాపాడుకొండి.

**- వేసవిలో పాటించాల్సిన సూచనలు....**

సాధ్యమైనంతవరకు మధ్యాహ్నం ఎండలో తిరగకూడదు.తప్పనిసరి అయితే ఉదయం 10గంటలలోపు, సాయంత్రం 5గంటల తర్వాత బయటకు వెళ్ళాలి. నీటిని ఎక్కువగా తీసుకోవాలి.నీరు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. పిల్లలు, వృద్దులు, గర్భిణీ స్త్రీలను ఎండ సమయంలో బయటకు పంపించకుండా జాగ్రత్త వహించాలి. ఆహార పదార్థాలలో నూనె కొంచెం తగ్గించి వాడాలి, మాంసపదార్థాలు తక్కువగా, ఆకుకూరలు, కాయగూరలు ఎక్కువగా తీసుకోవాలి.ఉదయం పూట నూనె వంటలు కాకుండా, ఆవిరి కుడుములు, ఇడ్లీలు ఆరోగ్యకరమైనవి.కర్బుజాలు ఎక్కువగా తీసుకోవాలి, మజ్జిగ అన్నంలో తింటే విటమిన్ ఎ, డిలు ఎక్కువగా శరీరానికి అందుతాయి, కూల్ డ్రింక్స్ త్రాగకూడదు. వాటి కన్నా, కొబ్బరి నీళ్ళు, మజ్జిగ, నిమ్మరసం చాలా మంచివి. కాఫీ, టీలకు వీలైనంత దూరంగా ఉండాలి. కిటికాలకు, గుమ్మాలకు వట్టి వేళ్ళు తెరలని తడిపి కట్టుకుంటే, వేడిని ఇంట్లోకి రానీయకుండా చల్లదనాన్ని ఇస్తుంది, సాధారణంగా పిల్లలు వేసవి సెలవులలో, ఎండలోకి వెళ్ళి ఆటలు ఆడుతారు, అలా ఎండలోకి వెళ్ళనీయకుండా, ఇండోర్ గేమ్స్ ఆడించాలి. బయట ఆడుకోవడానికి సాయంత్రం 5గంటల తర్వాత మాత్రమే పంపించాలి, పలుచని మజ్జిగలో, కాసింత నిమ్మ, ఉప్పు వేసుకుని పలుచగా కలిపి పిల్ల పెద్ద అందరూ తాగితే ఆరోగ్యానికి మంచిది.వేసవిలో బయట జ్యూస్‌లు ఎక్కువగా తీసుకోకుండా, ఇంట్లో అన్ని రకాల పండ్లతో, కూరగాయలతో జ్యూస్‌లు చేసుకుని తాగాలి, పిల్లలకు మజ్జిగ, కొబ్బరి నీళ్ళు , గ్లూకోజ్ నీళ్ళు, నిమ్మరసం, ఎండు ఖర్జూరం నానబెట్టిన నీళ్ళు, సగ్గుబియ్యం కాచిన నీరు, గ్లాసుడు నీళ్ళలో చిటికెడు ఇప్పు, ఓ స్పూన్ పంచదార కలిపి ఓఆర్ఎస్ ద్రావణంలా కలిపి ఇస్తే మంచిది.తాటిముంజెలు, వేసవిలో మాత్రమే అందుబాటులో ఉంటాయి. లేత కొబ్బరిలా ఉండే తాటి ముంజెలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కొబ్బరిబోండాలు కాస్త దర ఎక్కువ అనిపించినా తర్వాత హాస్పిటల్, మందుల ఖర్చుతో పోల్చుకుంటే వీటికి పెట్టే ఖర్చు తక్కువే. కొబ్బరి నీళ్ళలో అనేక పోషకాలు ఉన్నాయి.అధిక ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. మూత్ర విసర్జన సాఫీగా అయి కిడ్నీలకు సబంధించిన వ్యాధులు దరి చేరవు. కొబ్బరి నీళ్ళలో గ్లూకోజ్ కలుపుకుని తాగితే వేసవి బడలిక, నీరసం చాలా త్వరగా తగ్గిపోతుంది.నీరు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. అలాగే నీటిని ఎక్కువగా తాగాలి, వేసవిలో బయటకి వెళ్ళేటప్పుడు కళ్ళకు సన్‌గ్లాస్, తలపై టోపీ వంటివి ధరించండి, వయస్సు 50దాటిన వారు తమ ప్రయాణాలలో తప్పక మంచి నీరు, వోఆర్ఎస్ ప్యాకెట్స్ వెంట తీసుకెళ్ళాలి. ఒకవేళ మీరు వివిధ రకాల ఆరోగ్య సమస్యలను కలిగి ఉంటే మాత్రం ఎక్కువగా సూర్యరశ్మికి బహిర్గతం అవకండి.గుండె సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, మూత్రపిండ సమస్యలు కలిగి ఉన్న వారు సూర్యరశ్మికి బహిర్గతం అవటం వలన త్వరగా డీ - హైడ్రేషన్‌కు గురి అయి వ్యాధి తీవ్రతలు అధికం అవుతాయి. వేసవికాలంలో శరీరానికి అతుక్కొని, బిగుతుగా ఉండే దుస్తులను ధరించకండి. వదులుగా, కాటన్‌తో తయారుచేసిన బట్టలను ధరించండి. దీని వలన మీ శరీరానికి గాలి తగిలి డీ-హైడ్రేషన్ జరిగే అవకాశం తక్కువగా జరుగుతుంది. ఆల్కహాల్, సిగరేట్, కార్బోనేటెడ్ వంటి ద్రావణాలకు దూరంగా ఉండండి. వీటివలన శరీర ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. వేసవికాలంలో బయటికి వెళ్ళేటప్పుడు మీతో వాటర్ బాటిల్‌ను తీసుకెళ్ళండి. కూలింగ్ వాటర్ దొరుకుతుంది. కదా అని ఫంక్షన్స్‌లో ఎక్కువ తీసుకోకండి. దాహం తీరటం మాట అటుంచి గొంతు ఇన్ఫెక్షన్స్ వస్తాయి. ఎక్కువ ఏసీ గదులలో కాక ఇంటి సాధారణ ఉష్ణోగ్రతకే అలవాటు పడాలి. ఎటైనా బయటకు వెళ్ళినప్పుడు వేడిని తట్టుకునే శక్తి కలుగుతుంది.పిల్లలను సాయంత్రం 5గంటల తర్వాత పార్కులకో మైదానాలకో తీసుకువెళ్ళాలి. రోజంతా ఇంటిలో ఉన్న వారికి ఇదో ఆటవిడుపు. పెళ్ళిళ్ళ సమయం కాబట్టి భోజనాలు చేయవలసి ఉంటుంది.మిగిలిన వాటితో కన్నా మజ్జిగ లేదా పెరుగును ఎక్కువ వాడాలి. వంటి పిల్లలకు అన్నంలో నెయ్యి వేసి పెడతాం. కానీ ఈ కాలంలో నెయ్యి తగ్గిస్తే మంచిది. దాహమైన చెప్పలేరు. చిరాకు పడుతుంటారు. పెద్దవారికి చలవ పానీయాలు ఇవ్వాలి. చెరుకురసం ఐసు వేయకుండా తాగండి.అరటిపండు ముక్కలుగా కోజి పాలతో కలిపి మిక్సీలో వేసి బనానా షేక్ చేయండి, పంచదార బదులుగా తేనే కలిపితే బావుంటుందని అన్నారు.ఈ మేరకు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరుస్తున్నారు.ఓఆర్ఎస్‌ప్యాకెట్లను కూడా అందజేస్తున్నారు.

## కొమ్ముగూడెం యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు



అశ్వాపురం,ఏప్రిల్16,ప్రభాతవార్త. కొమ్ముగూడెం శ్రీరామాంజనేయ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించ చనున్న అశ్వా పురం-మణుగూరు మండలాల వాలీబాల్ పోటీలను ఆదివారం మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటబోయిన నాగేశ్వరరావు ప్రారంభించారు. క్రీడాపోటీలలో గెలుపు- ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్పూర్తిని ప్రదర్శించాలన్నారు.రెండురోజులు పగలు-రాత్రి నిర్వహించే పోటీలలో 32టీమ్‌లు పాల్గొంటున్నాయని,ప్రథమబహుమతి 10116రూపాయలు ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, ద్వితీయ బహుమతి 5116రూపాయలు కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు,తృతీయ బహుమతి 3116 రూపాయలు పాపారావు అందజేయనున్నట్లు యూత్‌సభ్యులు తెలిపారు .ప్రారంభోత్స వ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకరరెడ్డి,మండల అధ్యక్షుడు ఒరుగంటి భిక్షమయ్య,మాజీ సర్పంచ్ పూనెం కోటయ్య,మాజీ వార్డుసభ్యులు రాము,క్రీడాకారులు పాల్గొన్నారు.

## జ్ఞాపకాలన్నీ మధురాతి మధురం ..

**-నర్సాపురంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : పూర్వ విద్యార్థులంతా ఆదివారం తాము 10వ తరగతి చదువుకున్న పాఠశాలలో గడిపి ఆత్మీయ సమ్మేళనంలో గడిపి ఆ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 -2005వ సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. తమకు పాఠాలు నేర్పించిన గురువులకు సన్మానాలు చేసి వారు నేర్పిన విద్యాబుద్ధులతో తామంతా జీవితంలో స్థిరపడి ఆనందంగా గడుపుతున్నామంటూ తమ మనోభావాలను గురువులకు తెలియజేశారు. పూర్వ విద్యార్థులు మోత్కూరి శ్రీకాంత్, ఆల వినయ్, కొత్త చిరంజీవి, పీ.వంశీ, గజ్జల రవి, శెట్టి ఈశ్వరరావు, బర్ల సంజీవరావు, ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన ం నిర్వహించారు. తాము చదువుకున్నరోజుల్లో జరిగిన సంఘటనలు, చిన్ననాటి స్నేహాలు, ఆటలు, తదితర విషయాలను జ్ఞప్తికి తెచ్చుకుని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్, రాజేంద్రప్రసాద్, మురళి, కృష్ణమాచార్యులు, కోట శ్రీనివాసరావు, అచ్యుతానందరావు, మైఖేల్‌ప్రసాద్, కోటేశ్వరరావు, వేణు, ఆనందరెడ్డి, ఫణిశ్రీ, పుష్పశ్రీలను ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు కోట సందీప్, రావకొండ చైతన్య, సోడి రాజేష్, బొర్ర రామకృష్ణ, కుర్సం ప్రసాద్, సురేష్, వెంకటేశ్వర్లు, రమాదేవి, వరలక్ష్మి, సరిత, లావణ్య, సునీత, దుర్గాదేవి, సత్యవేణి, త్రివేణి, రూపలత, సుధారాణి, వెంకటలక్ష్మి, పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వైఫల్యాలను నిరసిస్తూ కాంగ్రెస్ వంటా వార్పు





చెన్నారావుపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: రోడ్ల మరమ్మత్తు నిర్మాణాల్లో ఎమ్మెల్యే వైఫల్యాలను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టిన సంఘటన చెన్నారావుపేట మండల కేంద్రంలో ఆదివారం నెలకొంది. మండల కేంద్రంలో నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి అభివృద్ధికి నోచుకోక అధ్వానంగా మారిపోయింది. అలాగే మండల కేంద్రంలోని ఉప్పరపల్లి రహదారి గుంతలు పడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారులతో ప్రయాణికులు అవస్థలు పడటమే గాక స్థానికులు సైతం దుమ్ముతో పడరాని పాట్లు పడుతున్నారు. ఇటీవలే ఎమ్మెల్యే ఇట్టి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కేవలం శంకుస్థాపనలే కనిపిస్తున్నాయి తప్పా అభివృద్ధి పనులు జాడా లేకుండా పోయాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాక మండలంలో సైతం పలు గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా మారిపోయాయి.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో వంట వార్పు....

కాగా ప్రధాన రహదారులు ఇంత అద్వానంగా ఉన్నా ప్రభుత్వం గాని స్థానిక శాసన సభ్యులు కాని ఏ మాత్రం పట్టింపుకోవడం లేదంటూ కాంగ్రెస్ పార్టీ ఆందోళనకు సిద్దమైంది. ఈ మేరకు ప్రధాన రహదారిపై వంట వార్పు నిర్వహించారు. అలాగే రహదారిపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేపట్టారు. మండుటెండలో సైతం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలంతా రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ మాట్లాడుతూ మండలంలో రోడ్ల దుస్థితి రాష్ట్రంలో మరెక్కడ లేదన్నారు. రోజు రాకపోకలతో ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ఇదే రహదారిపై అధికార పార్టీ ప్రజాప్రతినిధులు వెళుతున్నారు తప్పా పట్టించుకోవడం లేదన్నారు. బిఆర్ఎస్ నాయకులకు చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేదన్నారు. దుమ్ము దూళితో ప్రజలు గగ్గోలు పెడుతున్నా కనీసం కనికరం లేదన్నారు. ఇవే కాక మండలంలో సైతం రోడ్ల దుస్థితి కడు దయనీయంగా ఉందన్నారు. ఇప్పటి నుండి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ దశల వారి ఆందోళనలకు సిద్దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు, సర్పంచ్‌లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, మాదారపు భాస్కర్, బద్రు, రమేష్, మాజీ ఎంపిటిసిలు ఆవుల రాములు, ఇంద్రసేనారెడ్డి, మైబుసింగ్ రాథోడ్, మోహన్‌నాయక్, పోలెపెల్లి బిక్షపతి, జోరు వీరయ్య, పెరుమాండ్ల మల్లారెడ్డి, ఎద్ద నారాయణరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, పులుచేరు రాజేందర్ తదితరులు ఉన్నారు.




## ముస్లింల రంజాన్ ఉపవాస దీక్షలు ఎంతో పవిత్రం: ఎమ్మెల్యే వనమా

*పాల్వంచ, ఏప్రిల్ 16 - ప్రభాతవార్త:*



ముస్లిం సోదరులు నెల రోజులు ఎంతో నియమ నిష్టలతో ఆచరించే రంజాన్ ఉపవాస దీక్షలు ఎంతో పవిత్రమైనవని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక నటరాజ్ సెంటర్‌లోని జామా మసీద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వనమా పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ప్రేమగా ఆలింగనం చేసుకున్నారు. కొత్వాల శ్రీనివాసరావు, మసీద్ కమిటీ సభ్యులు ఎండీ ఫయాజ్ హాసన్, ఇబ్రహీం ఖురేషి, మీరా సాహెబ్, అక్బర్, ఖాజా, మదార్, మస్తాన్ ఖురేషి, సందు ప్రభాకర్‌లు పాల్గొన్నారు.



## ప్రజలకు సేవ చేయడం నా అదృష్టం

**- డాక్టర్ రఘునాథ్**

*సుజాతనగర్, ఏప్రిల్ 16 - ప్రభాతవార్త:*

కాసాని లక్ష్మి మెడికల్ ట్రస్టు ద్వారా ప్రజలకు సేవ చేయడం తన అదృష్టం అని డాక్టర్ కాసాని రఘునాథ్ అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి సతనయం భవన్‌లో ఏర్పాటు చేసిన కాసాని లక్ష్మి మెడికల్ ట్రస్టు ఏడాది పూర్తైన సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ఆరు నెలలుగా ట్రస్టు ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని, నేటి సేమాజంలో ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. షుగర్, బీపీ వంటి వ్యాధులు ప్రాణాంతకమైనవి కాకపోయినప్పటికీ వాటిపై ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలని సూచించారు. ముఖ్యంగా మనం తీసుకునే ఆహారంలో సమతుల్యతను పాటించాలని అన్నారు. ప్రతీ నరెలా వచ్చే వారు చుట్టుపక్కల ఉన్న వారికి ట్రస్టు సేవలు తెలియపర్చాలని అన్నారు. సీపీఎం రాష్ట్ర నాయకుడు కాసాని ఐలయ్య మాట్లాడుతూ... తమ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేశామని, కరోనా సమయంలో మండల వ్యాప్తంగా నిత్యావసరాలు పంపిణీ చేశామని అన్నారు. ట్రస్టు సభ్యులు వీర్ల రమేష్, నల్లగోపు పుల్లయ్య, గురిజాల శ్రీను పాల్గొన్నారు.




## నిరుపేద ముస్లిం సోదరులకు కేసీఆర్ అందించే భరోసా రంజాన్ తోఫా

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

*పాల్వంచ, ఏప్రిల్ 16 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద ముస్లిం సోదరులను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అందించే భరోసానే రంజాన్ తోఫాలతో పాటు నగదు పంపిణీ అని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం పాల్వంచ పట్టణంలోని పాత ఆర్‌డీవో సమావేశ మందిరంలో 20 మసీదులకు చెందిన ముస్లిం సోదరులకు 815 రంజాన్ తోఫాలతో పాటు రూ.1.60 లక్షల నగదును అందించారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రరజలను ఆదుకోవడమే కేసీఆర్ లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. పాల్వంచ పట్టణ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలోని ఈద్గాను వనమా వెంకటేశ్వరరావు సందర్శించారు. రంజాన్ పండుగకు సుమారు రూ.1.50 లక్షలతో సుందరవంతంగా తయారు చేయాలని కమిషనర్ శ్రీకాంత్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కిలారు నాగేశ్వరరావు, కాంపెల్లి కనకేష్ పటేల్, కనగాల నారాయణరావు, బీఆర్ఎస్ మండల అద్యక్షుడు మల్లెల శ్రీరాంమూర్తి, పెద్దమ్మగుడి డైరెక్టర్లు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, బండి చిన్న వెంకటేశ్వర్లు, పద్దం పాపయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు ఎండీ ఫయాజ్, హాసన్, మదార్, గౌస్, రెహమాన్, ఖాజా మొయినుద్దీన్, అక్బర్, బీఆర్ఎస్ నాయకులు సోమయ్య పాల్గొన్నారు.

## నేడు జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 16 - ప్రభాతవార్త:*




డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని కేసీవోఏ క్లబ్‌లో ఈ నెల 17వ తేదీన ముస్లిం సోదరులకు ఇఫ్తారు విందును ఏర్పాటు చేశారు. కొత్తగూడెం, పాల్వంచ పరిసర మండలాలు, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్‌లోని ముస్లిం సోదరులు ఈ విందులో పాల్గొనాలని హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆహ్వానం పలికారు. సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి ఇఫ్తార్ విందు ప్రారంభం అవుతుందని, ఇఫ్తార్ అనంతరం మాగ్రిబ్ నమాజ్‌కు ఏర్పాటు ఉందని, ముస్లిం పెద్దలకు (మౌలాన)కు తోఫా అందించబడుతుందని, తమ ఆహ్వానాన్ని మన్నించి ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## చౌటిగూడెంలో ఘనంగా కాటమయ్య పండుగ

*ములకలపల్లి, జనవరి 16 ప్రభాతవార్త :*



ఆదివాసీల పండుగ అంటే ఒక ప్రత్యేకమైన జీవనశైలి సంస్కృతి, సంప్రదాయాలు ప్రత్యేక పూజా పద్ధతులు ప్రకృతిని, పంచభూతాలను దైవంగా భావవిస్తూ పూజలు నిర్వహిస్తారని, వాటిని రక్షిస్తారని వారి జీవన విధానం ప్రపంచానికి ఒక మార్గదర్శకత ఉంటుందని తెలుసు. ఇదే పద్ధతిలో మండలంలోని చౌటిగూడెంలో ఘనంగా ఆదివారం కాటమయ్య పండుగను ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ పెద్దలు, తాటిచెట్లు ఎక్కే వ్యక్తులు, తాగే వ్యక్తులు పెద్ద ఎత్తున హాజరై ఆదివాసీల సంస్కృుతి, సాంప్రదాయాలు పాటిస్తూ జరుపుకున్నారు. చైత్రమాసంలో ఆదివాసీ ప్రాంతాల్లో ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. తాటిచెట్ల వద్ద కాటమయ్య దేవునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు కీసరి విజయరావు, ఊకే నాగేష్, గడ్డం శ్రీను, వర్స రమేష్, ఆదివాసీలు, తాటిచెట్లు ఎక్కేవారు పాల్గొన్నారు.

## బోనమెత్తిన నాయకులగూడెం ప్రజలు

*సుజాతనగర్, ఏప్రిల్ 16 - ప్రభాతవార్త:*



మండలంలోని నాయకులగూడెంలో ఆదివారం బోనాల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపురవీధుల్లో డప్పు వాయిద్యాల నడుమ, ఎంతో భక్తిశ్రద్దలతో బోనం ఎత్తుకున్న మహిళలు ముత్యాలమ్మ అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. గ్రామంలో నాభిశిల ఏర్పాటు చేసి సంవత్సర కాలంగా ఎంతో భక్తిశ్రద్దలతో పూజ నిర్వహిస్తున్నారు. నాభిశిల ఏర్పాటు చేసి సంవత్సరం కావడంతో గ్రామస్తులంతా నాభిశిల దగ్గర నుంచి బోనాలు ఎత్తుకొని ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తి పారవశ్యం వెల్లి విరిసింది. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. చల్లంగా చూడు తల్లి అంటూ వేడుకున్నారు.



## ముదిగొండ పుల్లయ్య వర్ధంతిలో మాజీ ఎమ్మెల్యే తాటి

*ములకలపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని కమలాపురానికి చెందిన పాత్రికేయుడు ముదిగొండ శ్రీను తండ్రి పుల్లయ్య వర్ధంతి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పుల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. తాటితో పాటు జడ్పీటీసీ సున్నం నాగమణి, కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి రత్నభూషణం, పుష్పాల హనుమంతు, సోయం నాగరాజు, కొదుమూరి జగదీష్, తాండ్ర బుచ్చిబాబు, కేసుబోయిన నర్సింహారావు, సర్పంచ్ వాడే నాగరాజు, పెద్దాపురం నాగరాజు, చల్లా రమేష్, కోరంపల్లి చెన్నారావు, సోయం చిన్నారి, గాదెగోని వెంకటేష్ దేవ్, ముత్లిఫ్, పోతుగంటి లక్ష్మణ్, రామక్రిష్ణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 11వ పీఆర్సీలో ఎస్‌సీఏ, హెచ్‌ఆర్ఏ జీవోలను తక్షణమే విడుదల చేయాలి

**- టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామారావు**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ్ నాయక్**




*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 16 - ప్రభాతవార్త:*
11వ పీఆర్సీలో ఎస్సీఏ, హెచ్ఆర్ఏ జీవోలను తక్షణమే విడుదల చేయాలని, జీవో నంబర్3ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టభద్రత కల్పించాలని ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామారావు డిమాండ్ చేశారు. ఆదివారం టీటీఎఫన జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కేంద్రంలోని శివశివాని పాఠశాలలో ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు బదావత్ రాంకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్‌నాయక్, టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మాలోత్ రామారావులు పాల్గొని ప్రసంగించారు. హక్కులకల సాధనలో తనవంతుగా అన్ని రకాల సహాయ సహకారాలు సేవాలాల్ సేన నుంచి ఉంటాయని, తండాల్లో యువతీ యువకులు చైతన్యం చేసి వారి హక్కుల సాధనలో ముందుండేలా వారిని జాగృతం చేయాలని అన్నారు. గిరిజన ఉపాధ్యాయులు, గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలకైనా సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు జీవోనంబర్ 3ని విడుదలచేసి చట్టభద్రత కల్పించాలని అన్నారు. ఆన్ ట్రైన్డ్ టీచర్లు 2000, 2001, 2002 సర్వీస్ రెగ్యులేషన్ డేట్ ఆఫ్ జాయినింగ్ నుంచి ఎస్ఆర్‌లో నమోదు చేయాలన్నారు. ఉద్యోగులకు గుదిబండలా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని అన్నారు. జిల్లా కేంద్రంలో ఎస్ఎస్‌సీ మూల్యాంకనం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీఎఫ్ నాయకులు ప్రేమ్‌చంద్ నాయక్, బానోత్ రాములు నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు హరి నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్, టీటీఎఫన రాష్ట్ర నాయకులు బిచ్చు, బన్సిలాల్, బాబురావు, సిద్దు, హరి, బాలకృష్ణ చౌహాన్, హరిలాల్, ఎంపీపీ బదావత్ శాంతి, రూప్లా, హీరాలాల్, బలరాం, మోహన్‌లాల్, శ్రీను, హనుమ, బన్సిలాల్ తదితరులు పాల్గొన్నారు.



# విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎడవల్లి



*పాల్వంచ, ఏప్రిల్ 16 - ప్రభాతవార్త:*
మండలంలోని తోగ్గూడెం తండాలో శ్రీ సమ్మక్క సారలమ్మ వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎంతో మహిమాన్వితమైన సమ్మక్క సారలమ్మ వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరుకావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, పైడిపల్లి మనోహర్‌రావు, రాంమూర్తి, లాల్‌సింగ్, రాములు, దేవుడమ్మ ధరావత్ చంద్రకళ, రమాదేవిలు పాల్గొన్నారు.

# కిన్నెరసాని మంచినీటిని ప్రతీరోజు సరఫరా చేయాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 16 - ప్రభాతవార్త:*
కిన్నెరసాని మంచినీటి ప్రతీరోజు సరఫరా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన మహిళా కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... పట్టణంలో రోజుల తరబడి కిన్నెరసాని తాగునీరు రాక మంచినీరు కోసం ప్రజలు అల్లాడుతుంటే ఎమ్మెల్యే, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని, పాలకుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారిందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే కిన్నెరసాని నీటి సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి రూ.130 కోట్లు నిదులుమంజూరు అవుతున్నాయని ప్రకటించి నెలలు గడుస్తున్నా నేటికీ రూపాయి కూడా మంజూరు కాలేదన్నారు. కిన్నెరసాని రెండవ లైన్ పనుల్లో జరుగుతున్న జాపనయంపై కలెక్టర్ చొరవ తీసుకొని కిన్నెరసాని మంచినీరు ప్రతీ రోజు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ మహిళా కన్వీనర్ కోలా మల్లికా, కేతిని కమారి, ఎర్రంశెట్టి రాజేశ్వరి, లక్ష్మి, శారద పాల్గొన్నారు.




## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు

**- ప్రారంభించిన డాక్టర్ గడల శ్రీనివాసరావు**

*లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 16 - ప్రభాతవార్త:*



జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో కొత్తగూడెంలో పలు చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు ఈ చలివేంద్రాలను ప్రారంభించారు. రుద్రంపూర్, లక్ష్మీదేవిపల్లి పాలకేంద్రం, ఇల్లెందు క్రాస్‌రోడ్‌లలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పాదచారులు, వాహనదారులకు ప్రస్తుత వేసవిలో ఈ చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చడం కోసం ఈ చలివేంద్రాలను ఏర్పాటు



చేశామన్నారు. అనంతరం ఇటీవల రుద్రంపూర్ పంచాయతీలోని శ్రీరాముల వీరస్వామి కుటుంబాన్ని, సోమిశెట్టి దుర్గాప్రసాద్ దశదిన కర్మకు హాజరై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## ఐలూ ఆధ్వర్యంలో మోడల్ జూనియర్ సివిల్ జడ్జి స్క్రీనింగ్ టెస్టు

*కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 16 - ప్రభాతవార్త:*



ఐలూ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్‌లో మోడల్ జూనియర్ సివిల్ జడ్జి స్క్రీనింగ్ టెస్టు నిర్వహించారు. బార్ ఐలూ కమిటీ కార్యదర్శి కిలారు పురుషోత్తం ఆహ్వానం పలుకుతూ జడ్జి ఎగ్జామ్స్ ఆశావాహులకు ఈ టెస్టు ఉపయోగపడుతుందని అన్నారు. పరీక్ష రాసే సభ్యులకు ప్యాడ్ అందించారు . పరీక్ష వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మకనకడ్, దుండ్ర రమేష్, సంతోష్‌లాల్ సాహు, పిట్టల రామారావు, అరికల రవికుమార్, కరుణాకర్, మెండు రాజమల్లు, పాతూరి పాండురంగ విఠల్ పాల్గొన్నారు.




## ఐకేపీ -వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలి

**-బర్ల తిరుపతయ్య**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో గ్రామస్థాయిలో వీవోఏలు అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించాలని చాలా సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళారని, కానీ పనికి తగిన గుర్తింపుగాని, కనీస వేతనంగాని ఇవ్వడం లేదని, రోజురోజుకు పనిభారం పెంచుతూ పనిభద్రత కల్పించకుండా ప్రభుత్వం వారిని విస్మరిస్తున్నదని, ఇప్పటికయినా అధికారులు ప్రభుత్వం కళ్ళు తెరిచి వీవోఏల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏప్రిల్ 17 నుండి నిరవధిక సమ్మె చేస్తారని సీఐటీయూ మండల కన్వీనర్ బర్ల తిరుపతయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ ఐకేపీ - వీవోఏల ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) ఇచ్చిన పిలుపులో భాగంగా ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్‌తో ఏప్రిల్ 3వ తేదీ నుండి 16వ వరకు ఆన్‌లైన్ పనులు బంధు చేశారు. 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయనున్నారు. ఇందులో భాగంగా మండలం పోలీసు స్టేషన్‌లో ఎస్సైకు మెమోరాండం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు యెన్ శ్రీలక్ష్మి, వి.పద్మావతి, బి.కమల్, కోశాధికారి టీ.పోశమ్మ, పాపారావు, కామాల్ఫి, రాయల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి విరాళం ..

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానం నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరుకు చెందిన వెంకట్‌రెడ్డి, ఇందిరమ్మ దంపతులు రూ.1,00,116లు విరాళంగా అందజేశారు. ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు దర్శనాంతరం ఈ విరాళాన్ని దేవస్థాన అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశ్వీరచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## జమాతే ఇస్లామే హింద్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లు పంపిణీ

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని సారపాక పట్టణంలో సాజిదా మజీద్‌లో జమాతే ఇస్లామిక్ హిందూ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా ఈద్ కిట్లును ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐటీసీ పిఎస్‌పిడి హెచ్‌ఆర్ శ్యామ్ కిరణ్ మాట్లాడుతూ.. ఐటీసీ ముస్లిం ఎంప్లాయిస్ మరి కొంతమంది ముస్లిం కలసి ఈ కార్యక్రమాన్ని చేపట్టి నిరుపేదలు కూడా పండగ ఘనంగా జరుపుకోవాలని పంపిణీ చేయడం గొప్ప విషయం అన్నారు. జమాతే ఇస్లామిక్ హిందూ ఆధ్వర్యంలో 14 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఇలాగే ప్రతి ఒక్కరూ పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించాలన్నారు. హెచ్‌ఆర్ మేనేజర్ మరిడాల శ్రీనివాస్, ఐటీసీ ట్రేడ్ యూనియన్ నాయకులు కనకమెడల హరిప్రసాద్, పాల్గొన్నారు.

# తులసమ్మ తల్లికి ఎమ్మెల్యే పూజలు

**-లచ్చిగూడెంలో తులసమ్మకు పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని లచ్చిగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత తులసమ్మ తల్లిని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదివారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. గత రెండు రోజులుగా లచ్చిగూడెం గ్రామంలో తులసమ్మ అమ్మవారి జాతరను గ్రామస్తులు వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే వీరయ్యను స్థానిక సర్పంచ్ చంటి పలువురు గ్రామస్తులు సాదరంగా స్వాగతం పలికి ఆలయంలోకి తీసుకువెళ్ళారు. అనంతరం తులసమ్మ వారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తెల్లం నరేష్, ఉబ్బా వేణు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల నివారణ అవగాహన సదస్సు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మూడవరోజు భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో భద్రాచలం ఫైర్ ఆఫీసర్ గుర్రపు శ్రీనివాస్ భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్ ముదిగొండ రామకృష్ణ ఆధ్వర్యంలో అగ్నిమాపక అవగాహన సదస్సు నిర్వహించారు. ఆసుపత్రిలో జరిగే అగ్ని ప్రమాదాలు ఎలక్ట్రిక్ ఫైర్స్, గ్యాస్ ఫైర్స్, కెమికల్ ఫైర్స్, ఆయిల్ ఫైర్స్, రెస్పిరేషన్స్ మెథడ్స్ గురించి ఫైర్ ఆఫీసర్ డాక్టర్స్, స్టాఫ్ నర్స్, సెక్యూరిటీ సిబ్బంది, ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన ప్రజలకు అగ్ని ప్రమాదాల గురించి వివరించారు. ప్రాక్టికల్‌గా చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ ప్రవీణ్, అగ్నిమాపక సిబ్బంది లీడింగ్ ఫైర్ మాన్ కోదండ రామిరెడ్డి, డ్రైవర్ ఆపరేటర్ కుమారస్వామి, ఫైర్ మెన్‌స శివాజీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్య బాధితుడికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆర్థిక సహాయం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

పట్టణానికి చెందిన నిరుపేద కార్మికుడు చిలుకూరి శ్రీను గ్రామపంచాయతీ కార్యాలయంలో డైలీ వర్కర్‌గా పని చేస్తూ గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో పనికి వెళ్ళలేక ఆపరేషన్ చేయించుకోవటానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతూ భద్రాద్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న సంస్థ కార్యదర్శి కంభంపాటి సురేష్‌కుమార్ స్పందించి సభ్యుల సహకారంతో తక్షణ సాయం కింద రూ.25వేల నగదు గ్రామపంచాయతీ ఈఓ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బాధితుడు శ్రీనుకు ఆదివారం అందించారు. అలాగే శ్రీను కుటుంబానికి స్థానిక దుర్గా స్వీట్స్ యజమాని బిర్రు సుధాకర్ కుటుంబ సభ్యులు 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చారుగుళ్ళ శ్రీనివాస్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు కామేశ్వరరావు, ముర్ల రమేష్, కృష్ణార్జునరావు, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్ళు తెరిచారు .. మరమ్మత్తులు చేపట్టారు...

**-భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై మరమ్మత్తులను చేపట్టిన ఆర్ అండ్ బీ అధికారులు**

**-రహదారి మరమ్మత్తులకు గురవ్వడంతో చోటు చేసుకున్న పలు రోడ్డు ప్రమాదాలు**

దుమ్ముగూడె, ప్రభాతవార్త :



ఎట్టకేలకు అధికారులు కళ్ళు తెరిచి రోడ్డు మరమ్మత్తులు చేపట్టడంతో ప్రయాణికులు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు. వివరాలలోకి వెళితే .. భద్రాచలం - చర్ల ప్రధాన ఆర్ అండ్ బీ రహదారి దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక నుండి రేగుబల్లి గ్రామం వరకు పలు చోట్ల మరమ్మత్తులకు గురయ్యింది. దీంతో నిత్యం అనేకమంది వాహనదారులు, ప్రయాణికులు, ఆ రహదారిపై వెళ్ళేందుకు అనేక ఇబ్బందులకు గురయ్యారు. అక్కడక్కడ తారు రోడ్డు బీటలు పారడంతో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అనేక మంది ప్రజాప్రతినిధులు సమస్యను ఆర్ అండ్ బీ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. అలాగే పలు పత్రికల్లో రహదారి మరమ్మత్తులకు గురయ్యినట్లు దీంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు కథకాలు కూడా వచ్చాయి. ఎట్టకేలకు ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి రహదారి మరమ్మత్తు పనులను ఆదివారం చేపట్టారు. భద్రాచలం పుణ్యక్షేత్రానికి అనేక ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు దుమ్ముగూడెం మండలంలో ఉన్న పర్ణశాలకు వచ్చి స్వామి వారిని దర్శించుకుని వెళ్తుంటారు. యాత్రికులు కూడా ఈ రహదారి మరమ్మత్తుకు గురవ్వడంతో అనేక ఇబ్బందులు పడ్డారు. గత సంవత్సరం కాలం నుండి వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం మండలాల నుండి అధిక లోడ్‌తో ఇసుక లారీలు తిరగడం వల్ల కూడా ఆర్ అండ్ బీ రహదారి మరమ్మత్తులకు గురైన సంగతి పాఠకులకు తెలిసిందే. మరమ్మత్తులకు గురైన ఆర్ అండ్ బీ ప్రధాన రహదారికి రిపేర్లు చేయడం పట్ల వాహనదారులు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు.



# మెరుగైన వైద్యం అందించండి : కలెక్టర్

**- ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంచండి**


**- ప్రభుత్వ ఆసుపత్రిలో అర్ధరాత్రి కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు**



*ఖమ్మం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*

మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం అర్ధరాత్రి జిల్లా ప్రధాన ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెటర్నిటీ లేబర్ రూమ్‌ను సందర్శించి, డాక్టర్, సిబ్బంది విధుల్లో ఉన్నారా లేదా అని పరిశీలించడంతో పాటు ఎన్ని కేసులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. క్యాజువాలిటీ, ఐసీయూలను పరిశీలించి, డ్యూటీ డాక్టర్లు విధుల్లో ఉన్నది తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించి, ఎంతమంది ఇన్‌పేషెంట్లు ఉన్నది, రోజువారి ఓపీ ఎంత ఉన్నదని పరిశీలించి, రోగులుకు అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు ఎక్కువగా పేదవారు వస్తారని, వారికి సకాలంలో సరైన వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వం నిధులు వెచ్చించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని, అన్ని రకాలలైన పరీక్షలు ఉచితంగా అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సేవలపట్ల రోగులకు అవగాహన కల్పించాలని, వైద్యులు తమ విధులు సక్రమంగా నిర్వర్తిస్తూ రోగులపట్ల మానవతా దృక్పథంతో మెలగాలని సూచించారు. ఈ తనిఖీ సందర్భంగా డ్యూటీ డాక్టర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.





## ఇఫ్తార్ విందుకు భారీగా తరలిరండి : కాపు సీతాలక్ష్మీ

*కొత్తగూడెం మున్సిపాలిటీ, ఏప్రిల్ 16 - ప్రభాతవార్త:*



పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అధ్యక్షతన రామవరం పరిధిలోని నాలుగు మసీదుల కమిటీ పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామవరం ముస్లీం సమాజ సమస్యలపై, ఈద్గాహ్, ఖబరస్తాన్‌ల సమస్యలపై చరినచంచారు. నాలుగు మసీదుల పెద్దలతో కలిపి ఒక సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ఈ సమావేశంలో చైర్‌పర్సన్ సీతాలక్ష్మి మాట్లాడుతూ... ప్రభుత్వ సౌజన్యంతో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రామవరం ఈద్గాలు, ఖబరస్తాన్‌లలో రంజాన్ పండుగను పురస్కరించుకొని పలు సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈద్గాహ్ ప్రాంగణం, ఖబరస్తాన్‌లలో శుభ్రం చేయడం, పెయింటింగ్, పెండాల్స్, నీటి సదుపాయం, మజ్జిగ సదుపాయం, మైక్ సదుపాయం, ప్రాంగణంలో గ్రీన్ కార్పెట్ల సదుపాయాలు, పారిశుధ్య కార్యక్రమం మున్సిపాలిటీ తరపున నిధులు మంజూరు చేసి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాపు కృష్ణ, మసూద్ సాబ్, అక్బర్, కమర్, అస్లాం, మైను, ఉస్మాన్, అంకుష్, అసద్, మహ్మద్, ఖాసీం ఖురేషి

## కమ్యూనిస్టుల మద్దతు కాంగ్రెస్ తీసుకున్న నాడు ఒప్పా?

**-కమ్యూనిస్టులను విమర్శించే అర్హత కాంగ్రెస్‌కు లేదు**

*భద్రాచలంక్రైం, ప్రభాత వార్త:*

ప్రజా ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించే విషయంలో కమ్యూనిస్టులకు ఎవరు సాటి రారని ముఖ్యంగా కమ్యూనిస్టులను విమర్శించే అర్హత భద్రాచలం కాంగ్రెస్ నాయకులకు లేదని సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి విమర్శించారు. విమర్శలకు స్థానిక శాసనసభ్యులు పొదేం వీరయ్య ఏమైన అతీతుడా అని ప్రశ్నించారు? ఎమ్మెల్యేగా తాను ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఈ నాలుగున్నర సంత్సరాల కాలంలో చేసిన పోరాటాలు, నిర్వహించిన ఉద్యమాలు ఏమిటో ప్రజలకు వివరించాలని అన్నారు. పొత్తుల గురించి మాట్లాడే స్థాయి, అర్హత బుడగం శ్రీనుకు చాలదని అన్నారు. భద్రాచలం పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని పోరాటం చేసి, నిరాహార దీక్షలు చేసిన చరిత్ర సిపిఎంకు ఉన్నదని అన్నారు. కానీ స్థానిక శాసనసభ్యులుగా ఉండి పోలవరం బ్యాక్ వాటర్ వలన మునిగిపోతున్న భద్రాచలాన్ని కాపాడడానికి చేసిన పోరాటాలు ఏమిటో వివరించాలని ప్రశ్నించారు. పోలవరం పాపం కాంగ్రెస్‌ది కాదా అని ప్రశ్నించారు. దొంగే దొంగా దొంగా అన్నట్లుగా ఉందని ఎద్దేశా చేశారు. పొత్తులు ఎవరితో ఉన్నా పోరాటాలు ఆగవని, ప్రజల తరపున నిరంతరాయంగా ప్రజా సంక్షేమం కోసం పోరాటాలు కొనసాగుతాయని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ సమస్య, భద్రాచలం నియోజకవర్గంలో సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగుతూనే ఉంటాయని అన్నారు.



టిఆర్ఎస్‌తో పొత్తు ఉన్న పోరాటాలు కొనసాగుతాయని అన్నారు. కమ్యూనిస్టులు ఎవరితో పొత్తులున్నా దేశ సంక్షేమం, ప్రజా సంక్షేమం కోసమే ఉంటారని, బూర్జువా పార్టీలలాగా పొత్తులు పెట్టుకోరని, స్వంతం, స్వార్థం భూర్జువా పార్టీలకు ఉంటాయని, కమ్యూనిస్టులకు ఉండవని ఈ విషయం తెలుసుకోవాలని అన్నారు.




## హెడ్ కానిస్టేబుల్ నవీన్‌కు పొంగులేటి పరామర్శ

*ఖమ్మం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*



ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. పర్యటనలో భాగంగా చీమలపాడు ఘటనలో కాలు కోల్పోయిన ఖమ్మం నగరంలోని సంకల్ప ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హెడ్ కానిస్టేబుల్ నవీన్‌ను పరామర్శించి ఓదార్చారు. గాయాలబారి నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఖమ్మం నగరం, చింతకాని మండలాల్లో పర్యటించి, కుటుంబాలను పరామర్శించడంతో పాటు కొన్ని శుభకార్యాల్లో పాల్గొని నూతన వస్త్రాలను కానుకగా అందించారు. బోనకల్ మండలంలోని చిన్న బీరవల్లిలో జరిగిన బొడ్రాయి మొదటి వార్షికోత్సవ వేడుక, కృష్ణాజిల్లా పెనుగ్రంచిప్రోలు గ్రామంలోని తిరుపతమ్మ దేవస్థానంలో జరిగిన బత్తుల వెంకట్రావు మొక్కు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో పొంగులేటిని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజల అభిరుచికి అనుగుణంగానే తన భవిష్యత్ రాజకీయ నిర్ణయం ఉంటుందని పొంగులేటి వెల్లడించారు.

## విజయ డైరీని ప్రైవేట్ పరం చేసే యోచన లేదు

**- డి.డి. డాక్టర్ కుమారస్వామి**

*ఖమ్మం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఖమ్మం విజయ డెయిరీని ప్రైవేట్ పరం చేసే ఆలోచన యాజమాన్యానికి లేదని, పాడి రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని డెయిరీ డి.డి. డాక్టర్ కుమారస్వామి అన్నారు. ప్రైవేట్ డెయిరీలకు ధీటుగా ఏప్రిల్ 1, 2023 నుండి పాల సేకరణ ధరలు పెంచినట్లు, దీనితో కొంతమంది స్వార్థపరులు ప్రభుత్వ విజయా డెయిరీపై అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని, వీటిని నమ్మవద్దని ఆయన తెలిపారు. ప్రభుత్వ విజయా డెయిరీ యాజమాన్యం పాడిరైతుల సొసైటీల పటిష్ట పరుచుటకు ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నది, ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో విజయపాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేసి, ప్రభుత్వ విజయా డెయిరీని బలోపేతం చేసే దిశగా యాజమాన్యం దృష్టి సారించిందని ఆయన అన్నారు. పాడిరైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండడంతో పాటు, ముద్రలోన్‌ల ద్వారా పాడి గేదెలు, రాయితీపై ఔషధాలు, పశుగ్రాసం విత్తనాలు, ఉచిత వైద్యసేవలు, విజయా డెయిరీ సంక్షేమ పథకాలను పాడి రైతులకు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పాడి రైతులకు పారదర్శకంగా ఉండడం, లబ్ధి చేకూర్చడం కొరకు పాలమిత్ర మొబైల్ యాప్ ద్వారా డైరెక్ట్ బెనిఫిషియరి ట్రాన్స్‌ఫర్‌తో నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో పాల బిల్లులు జమ చేయుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అవాస్తవాల ప్రచారాలను నమ్మవద్దని, పాడిరైతుల ఆందోళన చెందవద్దని విజయా డెయిరీపై డి.డి. స్పష్టం చేశారు.



# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

## - పోరాటానికి సిద్ధమని హెచ్చరిక

**జనగామ టౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**

నూతన పెన్షన్ విధానానిన వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్‌సీపీఎస్ ఈయు అధ్యక్షుడు కాకాని లక్ష్మణమూర్తి అన్నారు. సీపీఎస్ కాన్సిట్యూషనల్ మార్చ్ 2004 సంవత్సరం తరువాత ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన పెన్షన్ స్కీం ప్రభుత్వ ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని ఆదివారం అధికసంఖ్యలో ఉద్యోగ ఉపాధ్యాయులు నెహ్రూపార్కు నుంచి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు టీఎస్‌సీపీఎస్ ఈయు ఆధ్వర్యంలో సీపీఎస్ కాన్సిట్యూషనల్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్ ఈయు అధ్యక్షుడు కాకాని లక్ష్మణమూర్తి మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానానిన వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన తమ హక్కు పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు ఎంతవరకైనా పోరాటానికి సిద్ధమన్నారు. ఉద్యోగుల సొమ్మును ప్రభుత్వం చెల్లించే సొమ్మును కార్పోరేట్ పెట్టుబడిదారుల వ్యవస్థలో స్టాక్ మార్కెట్ వ్యవస్థలోపెట్టి ఉద్యోగుల నెత్తిన శఠగోపం పెట్టిందన్నారు. ఆర్టికల్ 309ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పెన్షన్ అనేది రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోకి వస్తుందని సీపీఎస్‌కు ఆధాం భూతమైనటువంటి పీఎఫ్ ఆర్‌డీఏతో ఒప్పందం చేసుకున్నా యన్నారు. ఈ ఒప్పందాన్ని రద్దు చేసినట్లయితే సీపీఎస్ సమూలంగా రద్దు అవుతుందని తెలిపారు. జనగామ జిల్లా ఆర్ఎంఓ డాక్టర్ మహేష్ మాట్లాడుతూ న్యూ పెన్షన్ స్కీం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, పెన్షన్ 500 నుంచి 2వేల వరకు కూడా రావడం లేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేసి కూడా ఉద్యోగ విరమణ చేసిన తరువాత కూలీ పనులకు వెల్లడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి విరమణ చేసిన తరువాత వృద్ధాప్య పెన్షన్ అంతా కూడా పెన్షన్ రావడం లేదన్నారు. ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని కోరారు. వృద్ధాప్యంలో మనకోసం మన కుటుంబ ఆసరాకోసం పాత పెన్షన్ పునరుద్ధరించే వరకు ఉద్యమం చేయాలని అన్నారు. పెన్షన్ అనేది ఉద్యోగి సుదీర్ఘకాలం పనిచేసినందువల్ల ఇచ్చే పరిహారం మాత్రమే కాదని, అందులో ఉద్యోగి సామాజిక ఆర్థిక ప్రయోజనాలు దాగి ఉన్నాయనే విషయాన్ని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని, తీర్పును కూడా పట్టించుకోకుండా శాపంగా పరిణమించే మార్కెట్‌ఆధారిత పెన్షన్ అమలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా న్యూపెన్షన్ స్కీం రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్ఈయు జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి వలిపాషా, కోశాధికారి సునీల్‌కుమార్, టీవీవీపీజీడీఏ ఇన్‌చార్జి ఆర్ఎంవో డాక్టర్ శంకర్, డాక్టర్ విద్యావతి, డాక్టర్ స్వప్న రాథోడ్, డాక్టర్ స్వప్న, టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖరనరావు, టీపీటీఎఫ్ అధ్యక్షులు బి.లక్ష్మయ్య, ఎన్ఎన్.రాజు, బీసీటీఏ జిల్లా కార్యదర్శి అంజయ్య, పాక నరేందర్, గాదర్ల కుమారస్వామి, సత్యం, యాకూబ్‌పాషా, టీచర్ సోషల్ ఫోరం అధ్యక్షుడు మండల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.




## మారపాక రవికి చికిత్స చేసిన ఎమ్మెల్యే



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మారపాక రవి అస్వస్థతకు గురై హన్మకొండలోని రాజయ్య మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య రవికి వైద్య పరీక్షలు చేసి చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో జనగామ జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి నాగపురి కిరణ్ ఆర్థికసాయం

**బచ్చన్నపేట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**



మండల బసిరెడ్డిపల్లి గ్రామానికిచెందిన నిరుపేద ముదిరాజ్ కులానికి చెందిన కుక్కసావు అంజయ్య హర్వెస్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. డ్రైవర్‌గా పని నిమిత్తం ఖమ్మంలో పనిచేస్తుండగా స్నానం కోసమని కెనాల్‌లో దిగి ప్రమాదవశాత్తు కిందపడి తలకు తీవ్రగాయం కావడంతో మరణించారు. ఇట్టి విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వారి గ్రామానికివెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. భవిష్యత్‌లో కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరుశరాములు గ్రామశాఖ అధ్యక్షుడు మహేష్, పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్, గార్లపాటి బాల్‌రెడ్డి, పంజాల రాజు, శ్రీనివాస్, పుప్పాల గణేష్, రాజు, సందీప్, గణేష్, శివ,పూర్ణచందర్, చందు, నరసింహులు, ఉదయ్, బాబు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

**లింగాలఘణపురం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**

సికింద్రాబాద్ మాజీ ఎంపీ వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి మాజీ మంత్రి అంజన్‌కుమార్ యాదవ్,జిల్లానాయకులు పొరెడ్డి మల్లారెడ్డి, అల్లం ప్రదీప్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ సాంస్కృతిక సేవా జిల్లా అధ్యక్షులు బోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో లింగాలఘణపురం మండలం నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల యూత్ ప్రెసిడెంట్ గైని ప్రవీణ్ మరి కొంతమంది బీఆర్ఎస నాయ కులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గైని అబ్బయ్య, ఆకుల విజయ్, గైని అంజనేయులు, మంతెన కృష్ణ, గుగ్గిళ్ల ప్రభాకర్, చిరుపాటి కుమార్, తూర్పాటి ఉప్పలయ్య, భాస్కర్, ఆకుల సాయి, ప్రసాద్,



కోల నవీన్, తేరాల శ్రీకాంత్, గోగు భాస్కర్, వడ్లకొండ శ్రీధర్, సముద్రాల శ్రీధర్, గైని నవీన్, మైల రాజు, గైని శ్రావణ్, మైల సతీష్; గుగ్గిళ్ల సాగర్, గుగ్గిళ్ల నాగరాజు, సంకీర్త్, ఉదయ్, దయాకర్, పన్నీరు అరుణ్, వడ్లకొండ అఖిల్, సురుగురు ప్రవీణ్, అబ్బాస్, బోడ వేణు, సందీప్, మందుగుల సుమంత తోపాటు వందమంది యువకులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. కార్యక్రమంలో నేలపోగుల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో ఘనంగా ఇఫ్తార్ విందు

**చెన్నారావుపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

మండలంలో ఇఫ్తార్ విందు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక పాతముగ్ధుంపురంలోని మజీద్‌లో మహ్మదీయ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్‌విందు నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొని ఎస్ఐ మహేందర్ ముస్లిం సోదరులతో కలిసి నమాజులో పాల్గొన్నారు. రంజాన్ మత సమరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సదర్ షేక్ యాకుబ్‌పాషా, ఎండి. అయూం, గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి. రఫి, మండల కోఆప్షన్ ఎంఏ. గఫర్, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, బిఆర్ఎస్ మండల యువనాయకుడు కంది కృష్ణచైతన్య, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బషీర్, వలీ, యాకుబ్, జాను, కరీం, హైదర్, ఇజాజ్ పాల్గొన్నారు.



## గోపుర నిర్మాణానికి 2.50లక్షల విరాళం అందించిన బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్



**దేవరుప్పుల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన గౌడకులస్తులు హైదరాబాద్‌లోని శ్రీకాంత్‌గౌడ్ తన స్వగృహంలో ఆదివారం కలిసి గ్రామంలోని కంఠమహేశ్వరస్వామి గోపుర నిర్మాణానికి సహాయ సహకారం అందించాలని కోరగా వెంటనే స్పందించిన యువనాయకుడు శ్రీకాంత్‌గౌడ్ గోపుర నిర్మాణం ఖర్చుకు రూ.2.50లక్షలు విరాళం అందచేశారు. ఈసందర్భంగా దేవరుప్పుల గ్రామ గౌడ కులస్తుల తరుపున శ్రీకాంత్‌గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, పాలకుర్తి దేవస్థాన కమిటీ డైరెక్టర్ తీగల సత్తయ్య,జిల్లా గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, కారుపోతుల యాదగిరి, శ్రీనివాస్,నాగరాజు తదిరులు పాల్గొన్నారు.

## ఇండేన్ గ్యాస్‌సేవలు మరింత అభివృద్ధి చెందాలి



**పాలకుర్తి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**

మండలంలో ఇండియన్ గ్యాస్ సేవలు మరింత విస్తరించాలని పలువురు అన్నారు. ఇండేన్ గ్యాస్ ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఇండేన్ గ్యాస్ ప్రొప్రయిటర్ బుర్ర కుమార్ పలువురును శాలువాతో సన్మానించి కేక్ కట్‌చేయడం జరిగింది. పాలకుర్తి ప్రాంత వాసులకు తక్షణమే గ్యాస్‌ను అందిస్తున్న కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బండి సోమయ్య,మూల వెంకటేశ్వరు, పొడిశెట్టి వెంకన్న, సొం నారాయణ, దామోదర్, కోల లక్ష్మణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ॥ ఉపకులాలను ఎస్టీ జాబితాలో
# చేర్చేందుకు చేసిన తీర్మానం వెనక్కి తీసుకోవాలి

**- ఎస్టీ సంఘాల ఐక్యవేదిక డిమాండ్**

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
2016లో షెడ్యూల్డ్ తెగల విచారణ కమిటీ ఆదేశించినట్లుగా 10 తెలగలను, ఆదిలాబాద్ ఆసిఫాబాద్, మంచిర్యాలలో నివశిస్తున్న మాలి తెగను ఎస్టీ జాబితాలో చేర్చడం చట్ట విరుద్ధమని ఎస్టీ సంఘాల ఐక్యవేదిక తెలిపింది. ఇల్లెందులోని పెన్షినర్ల భవనంలో ఆదివారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీ సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ఏదైనా ఒక కులాన్ని ఒక ఎస్టీ జాబితాలో చేర్చాలంటే ఒక ప్రత్యేకమైన కమీషన్ను నియమించాలని, దాని ద్వారా డెమోగ్రాఫిక, ఎతినోగ్రఫిక్ సర్వే నిర్ణయించి ప్రజాభిప్రాయ సేకరణ జరిపిన తర్వాతే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఎలాంటి సర్వేలు గానీ ప్రజాభిప్రాయ సేకరణ గానీ లేకుండా ఎస్టీ జాబితాలో 11 కులాలను కలపడం రాజ్యాంగ విరుద్ధమని, ఎస్టీ అంటే డిస్టిక్ట్ కల్చర్ జియోగ్రాఫికల్ ఐసోలేషన్ డిస్టింగ్ లాంగ్వేజ్ సోషల్, ఎడ్యుకేషనల్ బ్యాక్వర్డ్నెస్ లాంటి నివిదికల ఆధారంగా మాత్రమే ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలిపారు. ఎకనామికల్ బ్యాక్, పొలిటికల్ బ్యాక్ లెక్కలోకి



తీసుకోకూడదని, రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా తమ ఇష్టారాజ్యంగా 11 కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధమని, అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం దానికి సంబంధించి ప్రత్యేక కమీషన్ను ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ సేకరణ జరిగిన తర్వాత మాత్రమే దానిమీద నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, ఏజెన్సీలోకి వలసలను అరికట్టాలని, జీవో నెంబర్ 3కు అనుగుణంగా కొత్త జీవో తీసుకొచ్చి 100 శాతం రిజర్వేషన్లు ఉద్యోగాలు ఏజెన్సీ లోని ఆదివాసులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. పోడు భూములు సాగు చేసే గిరిజనులపై పెట్టిన కేసుల్ని కూడా ఎత్తివేయాలని ఐక్యవేదిక డిమాండ్ చేసింది. గిరిజనులను ఆదివాసీలను అమాయకులను చేసి సొంత నిర్ణయం ముఖ్యమంత్రి తీసుకోవడం దుహంకార చర్య అని



ఎస్టీ సంఘాల ఐక్యవేదిక ఆరోపించింది. దీనిని చట్టబద్ధంగా ఎదుర్కొంటామని, ప్రజా ఉద్యమాలను కూడా ఉధృతం చేసేందుకు ప్రణాళిక వేస్తున్నట్లు వెల్లడించారు. ట్రైబల్ అడ్వైజరీ కమిటీ సిఫారసులను ఏమాత్రం లెక్కలోకి తీసుకోకుండా ప్రభుత్వం బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు నోరు మూసుకొని ఉన్న ట్రైబల్ ఎమ్మెల్యేలు అందరూ ట్రైబల్ జాతికి ద్రోహం చేస్తున్న వారేనని, ప్రజలచే ఎన్నుకోబడ్డ ఎమ్మెల్యేలు దీనిని నిరుద్వందంగా ఖండించాలని ఎస్టీ సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. కార్యక్రమంలో నాయకులు దాస్‌రామ్‌నాయక్, రమణాల లక్ష్మయ్య, వట్టం ఉపేందర్, ఈసం నరసింహారావు, వాసం రామకృష్ణ, రాజేష్‌నాయక్, పాయం సత్యనారాయణ, గుంపిడి వెంకటేశ్వర్లు, పూల్‌సింగ్, భద్రునాయక్, శాంతిబాయినాయక్‌లు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

*దుగ్గొండి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*
ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద కలుసుకున్న వేళ మండలంలోని వెంకటాపురం సాహితి ఉన్నత పాఠశాలలో 2004-2005 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముందుగా చదువులు చెప్పిన గురువులకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. 18 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒక్కరినొకరు అప్యాయంగా పలకరించుకొని ఆలింగనం చేసుకున్నారు. గతంలో జరిగిన వాటిని ఒకసారి నెమరు వేసుకున్నారు. చదువు నేర్చుకున్న తరగతి గదులను చూసి ఆనాటి తీపి గుర్తులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హింగ్యె బుజంజరావు,



గీతాబాయి, హింగోలి రాజేశ్వరరావు, శ్రీనివాస్‌రెడ్డి, దొర్నాల రమేష్, కుసుంబ బాబురావు, పొగాకు అచ్చయ్య, నాంపెల్లి రాజయ్య, కోడెం ఐలోని, శ్రీరామ్మూర్తి, ఎండి. రాజాసాహెబ్, దొర్నాల భాస్కర్, రమేష్, నవీన్, చిట్టి, విద్యార్థులు హింగ్యె వెంకటేష్, పొగాకు రాజేష్, నీలం నాగరాజు, కందికొండ రాజ్‌కుమార్, వేముల రాంబాబు, రాజ్‌కుమార్, రవీందర్, ముప్పారపు వసంత బిట్ల స్రవంతి సౌజన్యలు పాల్గొన్నారు.

### ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం చాలా గొప్పది



*దుగ్గొండి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*
ఆపదలో ఉన్న వారిని దరిచేర్చుకొని ఆదుకోవడం చాలా గొప్పదని బిజెపి రాష్ట్ర నాయకులు ఈజెఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్రబెల్లి మదన్మోహన్‌రావు అన్నారు. మండల కేంద్రంలో ఇజెఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆశా కార్యకర్తలకు పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందిస్తున్నారన్నారు. పారిశుధ్య కార్మికులు కరోనా సమయంలో ఎన్నో సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నార్ల రామలింగం, ఏరుకొండ కర్ణాకర్‌గౌడ్, మాచర్ల రమేష్, కుక్కల రాజు, సీతారాములు, రమేష్, కక్కెర్ల శ్రీను, పవన్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లో చేరిన వైఎస్సార్‌సిపి మండల అధ్యక్షులు



*చెన్నారావుపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*
వైఎస్సార్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షులు మండలంలోని జల్లి గ్రామానికి చెందిన జక్క వెంకన్న ఆదివారం మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితో పాటే బిఆర్‌ఎస్ నాయకులు హంస భద్రయ్యతో పాటు మరికొంత మంది ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడు తూ ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాల న్నారు. కొత్తా పాత అనే తేడా లేకుండా కార్యకర్తలు ఐక్యంగా ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షు లు భూక్య గోపాల్‌నాయక్, ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి ఆవుల రాములు, గ్రామ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్య గౌడ్, కూస సుదర్శన్, భూక్య సురేష్, మల్లారెడ్డి, బొల్లెపెల్లి మల్లస్వామి, లింగయ్య, వీరయ్య, సుదన్‌రెడ్డి, రమేష్, బాలునాయక్ పాల్గొన్నారు.

### కోవిడ్-19పై అప్రమత్తంగా ఉండండి : జీఎం

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



ఇటీవల కాలంలో దేశంలో కోవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా, భారత ఆరోగ్య మంత్రిత్వ శాఖ కోవిడ్-19 కేసులు అరికట్టడానికి ప్రయత్నాలను పరిష్కం చేసిందని సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం ఎం.షాలేమరాజు తెలిపారు. ఆదివారం జీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి ఇల్లెందు ఏరియాలోని వివిధ గనులు, డిపార్ట్‌మెంట్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు కరోనా వ్యాప్తి చెందరకుండా, రక్షణ చర్యలను అనుసరించడానికి అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఇల్లెందు ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు తెలిపే రక్షణ జాగ్రత్తలు తప్పనిసరిగా అనుసరించి కోవిడ్ వ్యాప్తిని అరికట్టాలని జీఎం కోరారు. రద్దీ ప్రదేశాలలో ముఖానికి మాస్కులు ధరించాలని, భౌతికదూరం పాటించాలని, సబ్బుతో చేతులు కడుక్కోవాలని జీఎం సూచించారు.

### మిర్చికి మద్దతు ధర కల్పించాలి

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



మిర్చి రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని బీఎస్పి ఇల్లెందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ డిమాండ్ చేశారు. ఆదివారం టేకులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మిరప రైతులు, కూలీలతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని బీఎస్పీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. మిరప కూలీలకు లేబర్ కార్డులు, బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంతారావు, లోకేష్, వాసు, జస్వంత్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

### గోడ పత్రికల్ని ఆవిష్కరించిన పీవైఎల్, పీవోడబ్ల్యూ



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
రేషన్ షాపుల ద్వారా ప్రజలకు 12 రకాల నిత్యావసర సరుకులు, 10 కిలోల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయాలని కోరుతూ పీవైఎల్, పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో గోడపత్రికల ఆవిష్కరణ, సంతకాల సేకరణ చేపట్టారు. ఇల్లెందు మండలం కొమరారంలో ఆదివారం చేపట్టిన కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎదలపల్లి సావిత్రి మాట్లాడుతూ కార్పోరేట్ సంస్థలకు రాయితీ ఇస్తూ ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రేషన్ దుకాణాల్లో ప్రభుత్వం బియ్యం మాత్రమే 5 కిలోలు పంపిణీ చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం 5 కిలోలు, కేంద్ర ప్రభుత్వం 5 కిలోలు చేస్తున్నారని వాటిని నాణ్యమైన సన్న బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు వంటనూనె, కంది పప్పు, పెసరపప్పు, గోధుమపిండి, పంచదార, టీపొడి, ఉప్పు, పసుపు, కారం, చింతపండు, పల్లీలు, సబ్బులను కూడా రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి సబ్సిడీ కూడా ఎత్తివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పోరేట్ సంస్థలకు అనుకూల నిర్ణయం మేరకు నడుస్తున్నారని తెలిపారు. 12 రకాల నిత్యావసర సరుకులు, పది కిలోల సన్న బియ్యం, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు వ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం ముత్తక్క, ఇర్పా సమ్మక్క, ఇర్ప నాగమ్మ, ఇర్పా రాణి, స్వరూప, కౌసల్య, నరసమ్మ, శాంతమ్మ, జ్యోతి, సౌమ్య, కౌసల్య, నవ్య పాల్గొన్నారు.

# పివైఎల్, పిఓడబ్ల్యూల సంతకాల సేకరణ



దమ్మపేట, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త): రేషన్ దుకాణాల ద్వారా 12 రకాల వస్తువులు ఉచితంగా ఇవ్వాలనే అంశంపై ప్రగతిశీల యువజన సంఘం, ప్రగతిశీల మహిళ సంఘాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని పార్కెలగండి, చిల్లగుంపు, జమేదారుబంజర గ్రామాలలో ఆదివారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కాక వెంకటేష్ మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు 12రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా ఇవ్వాలని పివైఎల్, పిఓడబ్ల్యూలు డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న కార్యక్రమంలో నేడు ఇంటింటికి తిరిగి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పేదలకు ప్రభుత్వం నిత్యావసర సరుకుల ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా కేంద్ర ప్రభుత్వం 5 కేజీలు, రాష్ట్ర ప్రభుత్వం 5 కేజీలు కలిపి 10 కేజీల సన్న బియ్యం, వంట నూనె, కందిపప్పు, పెసర పప్పు, గోదుమపిండి, పంచదార, టీపొడి, ఉప్పు, కారం, పసుపు, చింతపండు, పల్లీలు, సబ్బులు తదితర వస్తువులు ఉచితంగా పంపిణీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల కోసం గత 4సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నా కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలం వెళ్ళదీస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకీ పెంచుకుంటూ పోతూ సామాన్య ప్రజల నడ్డివిరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం అచ్ఛేదిన్ అని ఒకరంటే బంగారు తెలంగాణ అంటూ మరొకరు తెగ బాకాలూదుతున్నారని అన్నారు. కాని ప్రజలకు ఆహారభద్రత కల్పించే ప్రణాళికలు లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో కురం పోతురాజు, కారం రాంబాబు, కారం నాగేంద్రబాబు, కాక బజారు, కాక బజారు, కుర్సం గంగ, జల్లి నాగమణి, కారం వెంకటేష్, రాధ, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఇళ్ళ స్థలాల కోసం ప్రభుత్వ భూమి ఆక్రమణ






అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇల్లులేని నిరుపేదలకు ప్రభుత్వ భూములకు ఆదివారం స్థలాలను ఆక్రమించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్ మాట్లాడుతూ పట్టణంలో గత 20 ఏళ్ళుగా నిరుపేదలకు స్థలాలు ఇవ్వక పోవడంతో దాదాపు 2వేల మంది దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. పాలకులు మారుతున్నా పట్టించుకునే నాధుడు లేడని ఈక్రమంలో ఈ సమస్య పరిష్కారం కోసం సిపిఐ ద్వారా 2వ రోజు కూడా పట్టణంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడం జరుగుతుందన్నారు. ప్రతీ పేదవాడికి తప్పనిసరిగా ఒక ఇంటి స్థలం ఇవ్వడం మా సిపిఐ పార్టీ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జి రామకృష్ణ, సయ్యద్ రఫీ, కృష్ణమూర్తి, సత్యనారాయణ, శ్రీను, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పురస్కారాలకు ధరఖాస్తుల ఆహ్వానం





కామేపల్లి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త): తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలకు ధరఖాస్తులను తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ సంగీత సాహిత్య నృత్య సమ్మేళనం 2023ను పురస్కరించుకుని వివిధ రంగాల్లో కృషి చేసిన వారు ధరఖాస్తు చేసుకోవచ్చుని తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పోలోజు రాజ్‌కుమార్, రాష్ట్ర మీడియా కార్యదర్శి జాలే శ్రీను యాదవ్ ఆదివారం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గుకథ, రంగస్థల కళాకారులు, జ్యోతిష్యం, వాస్తు, యోగ, సామాజికసేవా, క్రీడలు, షార్ట్‌ఫిలిం, పర్యావరణ పరిరక్షణ, ఉద్యోగ, ఉపాధ్యా, విద్యార్థి, గ్రామీణాభివృద్ధి, పట్టణ, గ్రామస్థాయి, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారు ఈ పురస్కారాలకు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలుగు వెలుగు సామితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ పురస్కారాల నిర్వహణ కమిటీ తెలిపారు. ధరఖాస్తు చేసుకునే చివరితేది మే 31లోపు ధరఖాస్తు చేసుకోవాలని, జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జూన్ 25 ఆదివారం గుంటూరు జిల్లా కేంద్రంలో జరుగును. పూర్తి వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్ 7382592852, 9100174351, 9618813604లను సంప్రదించగలరు.

## జాతీయ స్థాయి సాహిత్య సంబురాలకు కృష్ణారావుకు ఆహ్వానం

కామేపల్లి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త): తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఎస్వీ ఫౌండేషన్ వారి సంయుక్త నిర్వహణలో జాతీయ స్థాయి సాహిత్య సంబురాలు పఠాన్ చెరువులోని జీహెచ్ఎంసీ ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 30న నిర్వహించ తలపెట్టారు. ఖమ్మం జిల్లా కామేపల్లి పీహెచ్‌సీలో ఫార్మసిస్ట్‌గా పని చేస్తున్న కొత్తపల్లి కృష్ణారావుకు ఎస్వీ ఫౌండేషన్ వారి నుండి ఆహ్వానం అందుకున్నారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

రాజాపేట (ప్రభాతవార్త): కుర్రారం గ్రామంలో నవోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జె.పి.హాస్పిటల్ ఫీర్జాదిగూడ వారి సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఉచిత వైద్య శిబిరంలో సుమారు 200 మంది గ్రామస్తులు పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. జనరల్, ఆర్థో, న్యూరో వైద్యులు పరీక్షలు నిర్వహించారు.

## వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



మహబూబాబాద్(నెహ్రూసెంటర్) ఏప్రిల్ 16 (ప్రభాతవార్త): వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చేవరకు తమ సంఘం అధ్వర్యంలో దశలవారి ఆందోళనలు కొనసాగిస్తామని రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుంజి నర్సింహులు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో వడ్డెర కుల హక్కుల సంఘం అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలపై వత్తిడి పెంచాలని అందుకు ఆందోళనలను ఉధృతం చెయ్యాలని ఈ నెల 21న వరంగల్‌లో వడ్డెర కుల సంఘం అధ్వర్యంలో జరిగే బహిరంగ సభకు జిల్లా నుండి బారిగా తరలి రావాలని కోరారు. ఈ బహిరంగ సభకు తరలించడానికి అడ్‌హాక్ కమిటి వేశారు కమిటి సభ్యులుగా బత్తుల సారయ్య, సంపంగి రామచంద్రు, గుంజునర్సింహులు, వల్లెపు ఉప్పలయ్య, రాపోలు ఎల్లయ్య, వల్లెపు రామకృష్ణ, మక్కల నాగలక్ష్మి, వల్లెపు రామదాసు లను ఈసమావేశంలో ఎన్నుకున్నారు.




## ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న టిపిసిసి మెంబర్ నాగమణి



దమ్మపేట, ఏప్రియల్ 16 (ప్రభాతవార్త): మండల కేంద్రం దమ్మపేటలో వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి ఆదివారం దర్శించుకున్నారు. ముత్యాలమ్మ తల్లి జాతర ఉత్సవాలను పురస్కరించుకొని జరుగుతున్న కార్యక్రమాల్లో నాగమణి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కాగా నాగమణి దంపతులను ఆలయ కమిటీ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిన్నశెట్టి చిట్టిబాబు, చిన్నశెట్టి రమేష్, అప్పారావు, భాస్కరరావు, రాంబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసిన ఎమ్మెల్యే మెచ్చా



అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్‌ను స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం కలుసుకొని నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. హైద్రాబాద్‌ను మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న మెచ్చా అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పలు చోట్ల అంగన్‌వాడీ భవనాలు లేక ఇబ్బంది పడుతుండటంతో భవనాల కొరకు, బిటి రోడ్ల కొరకు, ఇతర సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కాగా ఈ విషయాలపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

## వైద్యం నిమిత్తం ఆర్థిక సహాయం



అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త): అనారోగ్యంతో బాధపడుతున్న ఓ యువతికి వైద్యం నిమిత్తం అశ్వారావుపేట ఆర్యవైశ్యం సంఘం, వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం చేశారు. పట్టణ సమీప నందమూరినగర్‌కు చెందిన కనకమహాలక్ష్మి-రామారావు దంపతుల కుమార్తె చిమ్మన అంబిక గర్భ సంచి సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్యం నిమిత్తం ఎదురుచూస్తుంది. ఈక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సేకరించిన రూ.16,827లను ఆదివారం నందమూరినగర్ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద బాధిత కుటుంబానికి అందజేశారు.

# ఎంపి నామా ఔదార్యం బాధితులకు చేయూత

**- సేవా కార్యక్రమాల్లో నామా ట్రస్టు**

*కారేపల్లి ప్రభాతవార్త, ఏప్రియల్ 16*

సింగరేణి మండలం చీమలపాడులో సిలిండర్ పేలిన ఘటనలో క్షతగాత్రులు, మృతుల కుటుంబాలకు ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు ఔదార్యంతో సహాయం అందజేసారు. చీమలపాడులో జరగుతున్న ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎంపి నామా నాగేశ్వరరావు కళ్లెదుటే జరిగిన సంఘటనను చూసి చలించిపోయారు. క్షతగాత్రులు తీవ్ర గాయాల పాలైన వ్యక్తులకు మెరుగైన వైద్యం అందించే క్రమంలో బాదితులతో పాటు ఖమ్మం చేరుకుని వారికి వైద్యసౌకర్యాలు కల్పించారు. అంతేకాకుండా మృతుల కుటుంబాలకు రూ. 2లక్షలు, క్షతగా త్రులకు



రూ. 50వేలు ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. కాగా మహారాష్ట్రకు చెందిన వలస కూలి సందీప్ కుటుంబానికి తక్షణమే వైద్య ఖర్చుల కింద బార్యకు రూ. 50వేలు అందజేయడమేగాకుండా హైదరాబాద్‌లో మరో రూ. 50వేలు అందజేసారు. క్షతగాత్రులకు నేనున్నానని భరోసా ఇస్తూ రాత్రి హైదరాబాద్‌కు గాయాలపాలైన వారిని తరలించేందుకు అంబులెన్స్‌ను ఏర్పాటుచేయడమేగాకుండా నిమ్స్‌లో వైద్యాధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా కృషి చేసారు. జిల్లా నాయకులు బత్తుల శ్రీనివాసరావు మాట్లాడుతూ నామా ట్రస్టు ద్వారా అనేక సేవాకార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు చెప్పారు చీమలపాడు ఘటనలో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా కృషి చేసారన్నారు. మహారాష్ట్ర వలస కూలి సందీప్ భార్య చేతిలో రూపాయి లేదని తెలుసుకున్న ఎంపి తక్షణమే రూ. 50వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు చెప్పారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడంతోపాటు నామా ట్రస్టు ద్వారా వేసవి నీటి ఎద్దడి ప్రాంతాలకు నీటి సరఫరాను టాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు.

## హైదరాబాద్‌లో చికిత్సపొందుతున్న క్షతగాత్రులు

*కారేపల్లి ప్రభాతవార్త, ఏప్రియల్ 16*



సింగరేణి మండలం చీమలపాడులో సిలిండర్ పేలిన ఘటనలో గాయాల పాలైన క్షతగాత్రులు నలుగురు హైదరాబాద్ లోని నిమ్స్ అనుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనలో గాయాలపాలైన తవిసెబోడుకు చెందిన తేజావత్ భాస్కర్, వెంకటియాతండాకు చెందిన ఓ దిన పత్రిక విలేకరి అంగోతు రవికుమార్, చీమలపాడుకు చెందిన కె శ్రీనివాసరావు, నారాటి వెంకన్నలు నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు కాగా కారేపల్లి పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎ ఆర్ కానిస్టేబుల్ నవీన్ ఖమ్మం సంకల్ప ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అంగోతు కుమార్,కానిస్టేబుల్ నవీన్‌లకు తీవ్ర గాయాలు కాగా శస్త్ర చికిత్స చేసి వారికి ఒక్కొక్క కాలు తొలగించారు. నిమ్స్‌లో మెరుగైన వైద్యసేవలు అందుతుండటంతో బాదితులు కోలుకుంటున్నారు. కుటుంబసభ్యులు వారికి సేవలందిస్తున్నారు.

## శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం



*కామేపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ఎస్‌ఎస్పీ గ్రౌండ్ ఖమ్మంలో స్ఫూర్తి షటిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్‌లో గుడిపూడి శ్రీనివాసరావు జట్టు ప్రథమ స్థానంలో నిలిచి మొదటి బహుమతిని సాధించింది. బహుమతి ప్రధానోత్సవంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దొరేపల్లి శ్వేత మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఆనందాన్ని ఆరోగ్యాన్ని కలిగిస్తాయని ప్రతి ఒక్కరు వయస్సుతో సంబంధం లేకుండా క్రీడలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.పిఆర్‌టియు కామేపల్లి మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు షటిల్ టోర్నమెంట్‌లో జిల్లా స్థాయిలో ప్రథమ విజేతగా నిలిచి బహుమతిని పొందడం అభినందనీయమని ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,మండల వాసులు,అధికారులు, ఉద్యోగులు,ప్రజాప్రతినిధులు ఆదివారం అన్నారు.గుడిపూడి ప్రతిభను ప్రశంసించారు.

## ఉచిత అల్పాహారం అందజేత



*వైరా, ఏప్రిల్16,ప్రభాతవార్త:*

లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం క్రింద లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం ధాత లయన్ సాదినేని వెంకటేశ్వరరావు, ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ బిసిఎం, మార్కెటింగ్ మేనేజర్ శారద దంపతులు ఆదివారం మీల్స్ ఆన్ వీల్స్‌లో భాగంగా వైరా మున్సిపాలిటీ ఆర్‌టిసి బస్టాండ్ నందు సుమారు 80 మందికి ఉచిత అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, రీజనల్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్‌రావు, అబ్బూరి రమేష్, ఎల్‌ఐసి ఏజెంట్ రాయల కృష్ణారావు, ఆర్‌ఎంపి పూర్ణకంటి దాసు, లగడపాటి బోసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరేశలింగం పంతులు జయంతి



*వైరా, ఏప్రిల్16,ప్రభాతవార్త:*

లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో ఆదివారం కందుకూరి విరేశలింగం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుజాతికి నవయుగరా వైతాళికుడు సంఘ సంస్కర్త బహుముఖ ప్రజ్ఞాశాలి సాహితీవేత్త విరేశలింగం అని, స్త్రీ విద్యకై ఉద్యమించిన ఉద్యమకారుడు, స్త్రీ జనోతారకుడు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు కందుకూరి విరేశలింగం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, రీజనల్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్, మచ్చా రామారావు, నంబూరి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు ఇచ్చిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

*కామేపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పంచాయితీల్లో పనిచేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఎంపిడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంపీవో జీవీఎస్ లకు సమ్మె నోటీసును అందించారు. రెగ్యులేషన్ కోరుతూ ఈ నెల 28లోగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులందర్నీ రెగ్యులరేషన్ చేయాలని జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు గుగులోత్ నెహ్రూ,ఉపాధ్యక్షులు బి.రవికుమార్, సంఘ ప్రతినిధులు పెండ్ర అనిల్‌కుమార్,మహిళ అధ్యక్షురాలు హట్కర్ పార్వతి, అనురాధ, బి.వెంకటేష్, సురేష్, రాజేష్, రవి, టి రమేష్, రవికుమార్, మోహన్,విజయ, భార్గవి, అనిల్, డి రమేష్,కోటేష్, డిమాండ్ చేశారు.ఒక నోటిఫికేషన్ వన్ రెగ్యులేషన్ అనే నినాదంతో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.గడువులోగా ప్రభుత్వం స్పందించి జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరారు.లేని యెడల సమ్మెను నిర్వహిస్తామని తెలిపారు.సమ్మె విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆదివారం వారు కోరారు.




## అన్నప్రాసన వేడుకకు హాజరైన బిఆర్ఎస్ నేతలు



*కారేపల్లి ప్రభాతవార్త, ఏప్రియల్ 16*

సింగరేణి మండలం బాగ్యనగర్ తండాకు చెందిన ఓ విలేకరి కళ్యాణ్-దివ్యల కుమారుడు వశిష్ట నాయక్‌కు అన్న ప్రాసన వేడుకకు ఆదివారం మండల బిఆర్ఎస్ నేతలు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, సర్పంచ్‌లు బానోతు కుమార్, గుగులోతు పద్మా మంగ్యానాయక్, సొసైటీ డైరక్టర్ మర్సకట్ల రోశయ్య, రాంకిషోర్‌నాయక్, గుగులోతు హారు, వాంకుడోతు బన్సీలాల , సక్రు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశపరీక్ష ప్రశాంతం



*కారేపల్లి ప్రభాతవార్త, ఏప్రియల్ 16*

ఆదర్శ పాఠశాలల ప్రవేశ పరీక్షలకు సంబందించి ఆదివారం కారేపల్లిలో జరిగిన పరీక్షకు 66శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. తెలంగాణ మోడల్ పాఠశాలల్లో ప్రవేశాలకు సంబందించి నిర్వహించిన ప్రవేశ పరీక్షలకు జిల్లాలోని నలుమూలల నుండి వందలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. 6వ తరగతిలో ప్రవేశాలకు 5 కేంద్రాల ద్వారా పరీక్ష నిర్వహించారు అదేవిధంగా 7, 10 తరగతుల ప్రవేశాలకు సాయంత్రం 2 గంటల నుండి 5 గంటల వరకు ప్రవేశపరీక్షలు జరిగాయి. మొత్తం 1080 మంది విద్యార్థులకు 716 మంది హాజరుకాగా 364 మంది గైర్హాజరు అయినట్లు మండల విద్యాశాఖాదికారి జయరాజు తెలిపారు.

## జర్నలిస్టు శ్రీనివాస్‌ను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు



*కారేపల్లి ప్రభాతవార్త, ఏప్రియల్ 16*

సింగరేణి మండలం చీమలపాడులో సిలిండర్ పేలిన ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న ఓ పత్రికా విలేకరి తేళ్ల శ్రీనివాస్‌ను ఆదివారం మండల బిఆర్ఎస్ నేతలు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, సర్పంచ్ బానోతు కుమార్, మర్సకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, య ర్రబెల్లి రఘు, రాంకిషోర్ నాయక్, స్థానిక నాయకులు సాయిన్ని తిరుపతయ్య, గుడిపూడి నరసయ్య, చెరుకూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానం పలుకుతున్న ఎమ్మెల్యే సండ్ర

## - ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన ముచ్చవరం ప్రజలు..





కల్లూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

మండల పరిధిలోని చెన్నూరు, పెద్దకోరుకొండి గ్రామాల మధ్య ఈ నెల 19న జరుగు 14 గ్రామాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఆదివారం ముచ్చవరం సర్పంచ్ నివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి ఆహ్వానాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిధిగా పాల్గొని ఆహ్వానం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్న సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు మండలంలో జరుగు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ప్రతి కుటుంబం విధిగా కుటుంబ సమేతంగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు రామారావు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, రైతు సమన్వయ సమితి సభ్యులు లక్కినేని రఘు, పసుమర్తి చంద్రరావు, ఎఎంసి వైస్ ఛైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, యువజన విభాగం అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, సర్పంచ్‌లు నందిగామ ప్రసాద్, రావి సూర్యనారాయణ, మాన్సింగ్, ఎంపిటిసి సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు ఖమ్మంపాటి రమేష్, రాచబండ్ల నాగేశ్వరరావు, సీహెచ్. కిరణ్, సరబు వెంకటేశ్వరరావు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి



తల్లాడ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషిచేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు పాలకుర్తి జాను కోరారు. మండల పరిధిలోని వెంగన్నపేట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి పాలకుర్తి జాను రూ. 10 వేలు, కొనకంచి పురుషోత్తం (లేటు), లలితలు రూ. 8 వేలు విగ్రహ నిర్మాణానికి ఇచ్చారు. ఈ సందర్భంగా పాలకుర్తి జాను మాట్లాడుతూ నాకు జన్మనిచ్చిన అమ్మ నాన్న లాగనే నాకు జీవితాన్ని ఇచ్చిన డాక్టర్ బీఆర్. అంబేద్కర్‌ని పూజించడం అంతే ముఖ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి లాజరు, ఎక్కిరాల వీరయ్య, ఎక్కిరాల వాసు, పాలకుర్తి భాస్కర్, పగడాల సత్యం, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎక్కిరాల నాగేశ్వరరావు, దాసరి రవి, అంబేద్కర్ యువజన సంఘం సెక్రటరి పాలకుర్తి కనకరాజు, ఎక్కిరాల కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ బిజేపి



తల్లాడ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

"జిల్లాలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజేపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ పేర్కొన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన ఆదివారం తల్లాడలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్టిని బూత్ స్థాయిలో పటిష్టపరిచే స్థితిలో పార్టీ పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు జరిగిన అన్యాయానికి నిరసనగా త్వరలోనే ఖమ్మం జిల్లాలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నిరుద్యోగ మార్చ్ కార్యక్రమంలో నిరుద్యోగ యువత పాల్గొని ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని కోరారు. తెలంగాణ గడ్డపై కాషాయపు జెండా ఎగురవేయటమే లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, శ్యామ్ రాథోడ్, విష్ణు కాంత్, నెల్లూరు కోటేశ్వరరావు, దార్ల శంకర్ గౌడ్, దుద్దుకూరి కార్తీక్, గాదె కృష్ణారావు, గొల్లమందల నరేష్, రాయల రమేష్, కొమ్మినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను అందజేయటం అభినందనీయం



తల్లాడ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

తల్లాడ గ్రంథాలయానికి బీఆర్ఎస్ నాయకులు రాయల తిరుమలయ్య అందించిన పుస్తకాలను వార్డు సభ్యులు తేళ్ళూరి రఘు ఆదివారం గ్రంథ పాలకులు తొండపు రామకృష్ణ, కిషోర్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాలయాలలో లభించే విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను అందజేయటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు తొండెపు రామకృష్ణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల మేలు కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు



సత్తుపల్లి ప్రభాతవార్త:

రైతుల మేలు కోసమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నదని, నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధర పొందాలని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. వేంసూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. దేశంలోనే ఆహార ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ధాన్యం కొనుగోలు చేయాల్సిన ఎఫ్సీఐ కేంద్ర ప్రభుత్వంలో ఆధీనంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రభుత్వం విస్మరించినందని, కేంద్ర ప్రభుత్వ వివక్షతను చూపుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావు, ఆత్మ ఛైర్మన్ వనమా వాసు ఎంపీపీ పగట్ల వెంకటేశ్వరావు, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, సర్పంచ్ పైజుద్దీన్ సొసైటీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



పెనుబల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలోని రైతుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కేంద్రాలు లేకపోవడం వలన దళారీల చేతిలో మోసపోతున్నామని, వాతావరణం ఏ రోజు, ఎలా ఉంటుందో తెలియని పరిస్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారని, కోసినటువంటి వరి ధాన్యాన్ని ఈ వాతావరణం కారణంగా వెంటనే దళారీలకు అమ్ముకోవాల్సి వస్తుందని, కావున ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం సహాయ కార్యదర్శి కొప్పుల వెంకటేశ్వరరావు, ఈడ వెంకటరావు, తీగల వెంకటేశ్వరరావు, బండి ప్రసాద్, పాలగాని గోపాలకృష్ణ, గంధం వేణు, అంబోజు బుడ్డయ్య, అనంత రాంబాబు, బండి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ పోస్టులకు పరీక్షలు ప్రశాంతం




కల్లూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

కల్లూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేషన్ డీలర్ పోస్టులకు రాత పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగినట్లు ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ తెలిపారు. 119 మందికి గాను 111 మంది హాజరైనట్లు 8 మంది గైర్హాజరయినట్ల తెలిపారు. ఉదయం గం. 11.00ల నుండి గం. 12.30 వరకు జరిగాయని సిట్టింగ్ స్క్వాడ్ పోలీస్ సిబ్బంది వీడియో నిఘా మధ్య అన్ని సౌకర్యాలతో నిరంతరం నిఘాలో ఈ పరీక్షలు నిర్వహించినట్లు ఆర్డీఓ తెలిపారు. డివిజన్ పరిధిలోని తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాలకు చెందిన అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. ఆరో తరగతిలో బ్యాక్లాగ్ ఖాళీలకు ఆదివారం గురుకుల కళాశాలలో జరిగిన 375 మంది విద్యార్థినీ విద్యార్థులకు గాను 61 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. ఉదయం గం. 11.00ల నుండి గం. 1.00 వరకు ఈ పరీక్ష జరిగిందని 23 మంది సిబ్బంది 15 రూమ్‌లలో పరీక్షలు జరిగాయని పోలీస్, ఆరోగ్య కార్యకర్త, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు, విద్యార్థులు సకాలంలో ప్రశాంతంగా పరీక్ష రాసినట్లు వివరించారు.

## ఊసరవెల్లి హల్చల్

తల్లాడ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



తల్లాడలో కొత్తగూడెం వెళ్ళే రోడ్డులో ఊసరవెల్లి హల్చల్ చేసింది. తొండ ముదిరితే ఊసరవెల్లి అవుతుందనే చందంగా నిత్యం రద్దీగా ఉండే మిల్లుల వద్ద ఊసరవెల్లి తన అందాలను ఎంచెక్కా ప్రదర్శిస్తూ చూపరులను ఆకర్షిస్తుంది.

# నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ లైన్ పైపులు

*- పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు-ఆర్ అండ్ బి రోడ్డుకు 30అడుగుల దూరంలో వేయాల్సి ఉండగా రోడ్డునే అర అడుగు కట్*





***ముదిగొండ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :***

మండలంలోని వల్లబి, బాణాపురం, కమలాపురం, గ్రామాలలో మేఘా గ్యాస్ కంపెనీ వారు గ్యాస్ లైన్లు, పైపులు వేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు మేఘా గ్యాస్ లైన్ కంపెనీ వారికి గ్యాస్ పైప్ లైన్ వేయుటకు ఆర్ అండ్ బి రోడ్డు నుండి 30అడుగుల దూరంలో గ్యాస్ పైపులు వేయడానికి పర్మిసన్ ఇవ్వగా గ్యాస్ లైన్ వేసే గుత్తేదారులు నిబంధనలకు విరుద్దంగా ఆర్ అండ్ బి రోడ్డు నుండి 30అడుగులు తీయకపోగా రోడ్డునే అర అడుగు కట్ చేసి పైపు లేన్లను వేయడం జరుగుతుంది. ఆర్ అండ్ బి రోడ్డుని కట్ చేసి గ్యాస్ లైన్లు వేయటం ఏమిటని గ్రామస్తులు గ్యాస్ లైన్లను ఆపి సంబందిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆర్ అండ్ బి, డీఈకి, గ్రామస్థాయిలో పంచాయితీ కార్యదర్శులకు మండల అభివృద్ధి అధికారికి, ఈ సమస్యను తెలిపినప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి రోడ్డుని కట్ చేసి గ్యాస్ పైప్ లైన్లు రూమ్‌లో వేయటం వలన భారీ వాహనాలు రోడ్డు మార్గం దిగినప్పుడు గ్యాస్ పైపులకు డామేజ్ అయ్యి గ్యాస్ లిక్ అయ్యే అవకాశం లేకపోలేదని, రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు విస్తీర్ణం పనులు జరిగితే గ్యాస్ పైపులు దెబ్బతిని గ్యాస్ లీక్ అయ్యే అవకాశం ఉంది. తద్వారా జీవకోటికి ప్రమాదం పొంచి ఉన్న ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుకి పక్కనే ఉన్నటువంటి గ్యాస్ లైన్‌లో తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



***నేలకొండపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:***

నేలకొండపల్లి గ్రామంకు చెందిన ఐఎఫ్‌టియు అనుభంద తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మికుడు మంద గురుస్వామి గుండెపోటుతో మృతి చెందారు. మృతుడు గురుస్వామికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆదివారం మృతుడు మంద గురుస్వామి ఇంటికి ఐఎఫ్‌టియు అనుభంద తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ నాయకులు వెళ్ళి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు గురుస్వామి చిత్రపటంకు వారు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు వారు రూ.5వేలు ఆర్ధిక సహయం అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పెయింటింగ్ యూనియన్ మండల కమిటి అధ్యక్షుడు పెద్దపాక వెంకన్న, ఉపాధ్యక్షుడు సట్టు శ్రీను, నాయకులు పగిడికత్తుల సాలయ్య, వెంకట్, శ్రీనివాసులు, యాకూబ్‌మియా, వంశీ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో ఘనంగా ఇఫ్తార్ విందు



***చెన్నారావుపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త***

మండలంలో ఇఫ్తార్ విందు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక పాతముగ్ధుంపురంలోని మజీద్‌లో మహ్మదీయ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్‌విందు నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొని ఎస్ఐ మహేందర్ ముస్లిం సోదరులతో కలిసి నమాజులో పాల్గొన్నారు. రంజాన్ మత సమరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సదర్ షేక్ యాకుబ్‌పాషా, ఎండి. అయూం, గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి. రఫి, మండల కోఆప్షన్ ఎంఎ. గఫర్, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, బిఆర్ఎస్ మండల యువనాయకుడు కంది కృష్ణచైతన్య, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బషీర్, వలీ, యాకుబ్, జాను, కరీం, హైదర్, ఇజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నాయకులు.. కార్యకర్తలు ప్రజలకు చేరువ కావాలి: ఎమ్మెల్యే కందాళ



***ఖమ్మం రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:***

ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు, అందజేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృత ప్రచారం చేస్తూ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు చేరువ కావాలని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బారుగూడెం మహ్మదీయ కళాశాల ఆవరణలో జరిగిన ఆత్మీయ సమ్మేళన సభకు కందాళ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఈ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. కొన్ని నెలల క్రితం నియోజకవర్గంలో మూడు కళాశాలలకు అనుమతి లభించిందని, రూరల్ మండలంలోని మద్దులపల్లి, పాలేరులోని రెండు కళాశాలలు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. అదేవిధంగా జవహర్‌లాల్ నెహ్రూ ఇంజనీరింగ్, ఫిషరీస్, పాలిటెక్నిక్, నర్సింగ్ కళాశాలలు ఈ విద్యాసంవత్సరంలోనే ప్రారంభమవుతాయని, వీటితో పాటు రోడ్ల నాణ్యత, ఏర్పాటు విషయంపై కూడా దృష్టి సారించామన్నారు. మండలం నుండి ఖమ్మం నగరం వరకు ఫోర్‌లైన్ రోడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, నాయకులు, కార్యకర్తలు ప్రజలకు చేరువై మరోసారి ప్రభుత్వం ఎన్నికయ్యేలా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, జెడ్పీటీసీ వై. వరప్రసాద్, ఎంపీపీ ఉమ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పంటనష్టం చెక్కుల పంపిణి

***చెన్నారావుపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త***

పంట నష్టం చెక్కుల పంపిణి నేడు మండలంలో చేపడుతున్నట్లు మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వానతో పలు గ్రామాల్లో పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారు. ఈ మేరకు మండలంలోని చెన్నారావుపేట ఉప్పరపల్లి క్లస్టర్ల పరిధిలో నష్టపరిహారం చెక్కుల పంపిణి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా వస్తున్నందున రైతులు సకాలంలో హాజరుకావాలన్నారు.




## తెలుగుదేశంకు పూర్వ వైభవం కల్పించాలి



***నేలకొండపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:***

తెలుగుదేశం పార్టీకి తిరిగి పూర్వ వైభవం కల్పించాలని నేలకొండపల్లి మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొంగడలరావు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి నందు టిడిపి పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఇంటిటికి వారు తిరిగి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని నమోదు కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాసు మల్లయ్య, మండల నాయకులు సూరపనేని రామకృష్ణ, నూక హనుమంతరావు, గోగినేని వెంకటసీతారామారావు, కుక్కల ఆనందరావు, పావులూరి వెంకటేశ్వరరావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎస్‌కే.నాగుల్‌మీరా, గుండు శ్రీను, వెంకటరామారావు, మద్దినేని మహేష్, నూతన ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బస్టాండ్‌ను వెంటనే ప్రారంభించాలి

***నేలకొండపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:***



నేలకొండపల్లి నందు మూతబడిన ఆర్‌టిసి బస్టాండ్‌ను తిరిగి వెంటనే ప్రారంభించాలని ప్రజాపంధా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య డిమాండ్ చేసారు. ఈ మేరకు ఆదివారం మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడివో కే.జమలారెడ్డికి ప్రజాపంధా ప్రతినిధి బృందం వినతిపత్రం అందచేసారు. ఆర్‌టిసి బస్టాండ్‌ను తిరిగి ప్రారంభించేందుకు కృషి చేస్తానని ఎంపిడివో హామీ ఇచ్చారు. గత కొన్నేళ్ళుగా నేలకొండపల్లి లో ఆర్‌టిసి బస్టాండ్‌ను మూసి వేసారని, ఫలితంగా ప్రయాణికులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పుల్లయ్యచెప్పారు. ప్రయాణికులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని,అలాగే, పాత బస్టాండ్ సెంటర్, హైస్కూల్ సెంటర్, పోలీసు స్టేసన్ సెంటర్‌లలో బస్ షెల్టర్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిర్రా బిక్షం, పగిడికత్తుల రామదాసు, కనకపూడి రవికుమార్, ఎల్.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిపిఆర్‌పిప రాష్ట్ర కమిటి సభ్యుడుగా 'వల్లంచెట్ల'



***నేలకొండపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:***

తెలంగాణ ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టిపిపిఆర్‌పిప) రాష్ట్ర కమిటి సభ్యుడుగా నేలకొండపల్లి గ్రామంకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, సంఘం బాధ్యుడు వల్లంచెట్ల భాస్కరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. హైదరాబాద్ నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నందుశని, ఆదివారంలలో టిపిపిఆర్‌పిప అయిదవ రాష్ట్ర మహసభలు జరుగుతున్నాయి. ఈ మహసభలలో రాష్ట్ర కమిటి సభ్యుడుగా వల్లంచెట్ల భాస్కరరావు ఎన్నిక కావడం పట్ల టిపిపిఆర్‌పిప పాలేరు డివిజన్ కమిటి అధ్యక్షుడు ఏటుకూరి రామారావు, ప్రధాన కార్యదర్శి సిహెచ్.భాస్కరరెడ్డి పాల్గొని తమ హర్షం ప్రకటించారు.